


# విజయభాను




విశాఖపట్నం, మంగళవారం 15-05-2018 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 41 సంచిక : 236 పేజీలు : 8 వెల : 1 రూపాయి

# ప్రజల గుండెల్లో జననేత కొలువు

- గుంటూరు జిల్లా అప్పికట్ల బ్యాంకురోడ్డులో
- వైఎస్సార్ స్మృతివనం రచ్చబండపై అవ్వ మాటలు వింటున్న జగన్
- అనుక్షణం ప్రజా సంక్షేమం గురించే ఆలోచన
- సమస్యలు విని చలించిపోయే వైనం
- చిత్తశుద్ధి ఆయన బలం.. దయాగుణం ఆభరణం
- 2000 కి.మీ. దాటిన ప్రజాసంకల్పయాత్ర



అమరావతిః శాశ్వత పరిష్కారం దిశగా ఆలోచనలు.. హామీలు కలిగిస్తూ... వచ్చే ఎన్నికల్లో ప్రజల ఆశీర్వాదంతో ఏర్పడబోయే రాజన్న రాజ్యంలో ఎలాంటి మేళ్లు కలుగుతాయో వివరిస్తూ... వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ఏపీ ప్రతిపక్షనేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చేపట్టిన ప్రజాసంకల్పయాత్రలో సోమవారం మరో చరిత్రాత్మక ఘట్టం ఆవిష్కృతమైంది.

వెంకటాపురం వద్ద వైఎస్ జగన్ ప్రజాసంకల్పయాత్ర 2000 కిలోమీట్ల మైలురాయిని దాటింది. ఈ సందర్భంగా వెంకటాపురంలో 40 అడుగుల పైలాన్‌ను ఆవిష్కరించిన జననేత.. మైలురాయికి గుర్తుగా ఒక కొబ్బరిమొక్కను నాటారు. వెంకటాపురం నుంచి ఏలూరుకు చేరుకోనున్న జగన్.. ఏలూరు పాత బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగిచారు. జననేత పాదయాత్ర 2000 కిలోమీటర్లు చేరుకున్నవేళ తెలుగు రాష్ట్రాలతోపాటు పలు ప్రాంతాల్లో పెద్ద ఎత్తున సంఘీభావ యాత్రలు కొనసాగాయి.

ఫీజు రీయింబర్స్‌మెంట్ పూర్తిగా వస్తుందనుకుని కొడుకుని ఇంజనీరింగ్‌లో చేర్పిస్తే.. ప్రభుత్వం రూ.30 వేలు మాత్రమే ఇచ్చింది. మిగిలిన రూ. 70 వేలు అప్పులు చేసి ఫీజు చెల్లించాడు ఆ పిల్లాడి తండ్రి. రెండో ఏడాది మరో రూ.70 వేలు అప్పు చేస్తే.. తిరిగి చెల్లించే స్తోమత తన తండ్రికి లేదనే బెంగతో ఆత్మహత్య చేసుకుని ఆ పిల్లాడు చనిపోయాడు. ఈ విషయాన్ని ఆ విద్యార్థి తండ్రి నెల్లూరులో పాదయాత్ర జరుగుతున్నప్పుడు జగన్‌కు చెప్పారు. ఈ విషయాన్ని తరువాయి 2లో





# చంద్రబాబుతో అనిల్ అంబానీ భేటీ



అమరావతి: ప్రముఖ పారిశ్రామికవేత్త అనిల్ అంబానీ నవ్యాంధ్ర రాజధాని అమరావతికి విచ్చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబుతో ఆయన సచివాలయంలో భేటీ అయ్యారు. నెల్లూరు జిల్లాలో పవర్‌ప్రాజెక్టు, మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల ఏర్పాటు తదితర అంశాలపై ముఖ్యమంత్రితో చర్చించారు. అంతకుముందు ఆయన విజయవాడ కనకదుర్గమ్మ ఆలయాన్ని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజల అనంతరం ఆలయ అర్చకులు ఆయనకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# రాష్ట్రమంతా పర్యటిస్తా

జేడీ లక్ష్మీనారాయణ



అనంతపురం: అనంతపురం జిల్లా ఉరవకొండలో సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ పర్యటించారు. తొలుత ఉరవకొండ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని పరిశీలించి వైద్య సేవలపై ఆరాతీశారు. అనంతరం ఉరవకొండ మండల పరిధిలోని రేణుమాకులపల్లి గ్రామంలో రైతులతో ఇష్టాగోష్టి నిర్వహించారు.

ఉపాధిహామీ పనుల తీరును పరిశీలించి, కూలీలతో చర్చించారు. ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేస్తే చాలా ప్రయోజనాలు చేకూరుతాయని రైతులు ఆయన దృష్టికి తెచ్చారు. రెండున్నర నెలల్లో ఏపీ అంతా పర్యటించి ఎప్పటికప్పుడు సమస్యలను ఆయా శాఖల అధికారుల దృష్టికి లేఖల రూపంలో తీసుకెళ్తానని చెప్పారు. పర్యటన అనంతరం భవిష్యత్ ప్రణాళిక నిర్దేశించుకుంటానని వెల్లడించారు.

## సుప్రీంకు 'కావేరి' ముసాయిదా సమర్పణ

- సక్రమంగా జలాల పంపిణీకి స్కీం ఏర్పాటు చేస్తాం
- ఇది కోర్టు ధిక్కారమేః సుప్రీం



న్యూఢిల్లీ: కావేరి నిర్వాహక మండలి స్కీమ్ ముసాయిదాను కేంద్ర ప్రభుత్వం సోమవారంనాడు సుప్రీంకోర్టుకు సమర్పించింది. ఫిబ్రవరి 16న తామిచ్చిన తీర్పునకు లోబడి కర్ణాటక, తమిళనాడు, కేరళ, పుదుచ్చేరి మధ్య సక్రమంగా జలాల పంపిణీకి సంబంధించి స్కీమ్ ఏర్పాటు విషయంలో కేంద్రం జాప్యాన్ని ఈనెల 8న సుప్రీంకోర్టు తప్పుపట్టింది. ఇది కోర్టు ధిక్కారం కిందకు వస్తుందని హెచ్చరించింది. ఈ నేపథ్యంలో కేంద్ర జలవనరుల శాఖ కార్యదర్శి ముసాయిదా స్కీమ్‌ను చీఫ్ జస్టిస్ దీపక్ మిశ్రా, న్యాయమూర్తులు ఏఎం ఖాన్విల్కర్, డీవై చంద్రచూడ్‌లతో కూడిన సుప్రీంకోర్టు బెంచ్‌కు సోమవారం సమర్పించారు. దీనిపై బెంచ్ స్పందిస్తూ, కేంద్ర ప్రతిపాదిన స్కీమ్ తమ తీర్పుకు అనుగుణంగా ఉందా లేదా అనేది మే 16న పరిశీలించి, ఆమోదం తెలుపుతామని పేర్కొంది. స్కీమ్ కరెక్ట్‌గా ఉందా అనే లోతుపాతుల్లోకి తాము వెళ్లబోవడం లేదని, తరువాయి 2లో

## ప్రధాని భాష ఇబ్బందికరంగా ఉంటోంది

- మోదీని భాష మార్చుకోమని చెప్పండి
- మోదీ బెదిరింపులపై రాష్ట్రపతికి మన్మోహన్ లేఖ



న్యూఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీ సభల్లో, సమావేశాల్లో ఉపయోగిస్తున్న భాష ఇబ్బందికరంగా ఉం టోందని మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌కు లేఖ రాశారు. కర్ణాటక ఎన్నికల్లో భాగంగా మే 6న హుబ్బెళ్లిలో నిర్వహించిన ప్రచార సభలో కాంగ్రెస్‌ను ఉద్దేశించి మాట్లాడినప్పుడు ఆయన ఉపయోగించిన భాష తమకు అభ్యంతరకరంగా ఉందని మన్మోహన్ ఆ లేఖలో పేర్కొన్నారు. కర్ణాటక ఎన్నికల్లో భాగంగా ప్రధాని మోదీ హుబ్బెళ్లి లో పర్యటించినప్పుడు కాంగ్రెస్ నేతలపై తీవ్రస్థాయిలో వ్యాఖ్యలు చేశారు. అప్పుడు ఆయన వాడిన భాష కూడా ఏం బాగాలేదు. అవి ఒక ప్రధాని స్థాయిలో ఉన్న వ్యక్తి మాట్లాడాల్సిన మాటలు కాదు. ఆయన భాషకు హాని కలిగిస్తున్నారు. దేశంలో ప్రతిష్టాత్మక హోదాలో ఉన్న వ్యక్తి అలా మాట్లాడితే ఎలా? ప్రజలు ఆయన్ని గమనిస్తుంటారు. కాస్త... ఆయన భాష మార్చుకోమని మీరైనా హితబోధ చేయండి. మోదీ హద్దులు దాటి మాట్లాడుతున్నారు. దీనికి భారీ మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుంది తరువాయి 2లో

## 'కన్నా' నియామకంపై నేతల అసంతృప్తి

వార్త 2వ పేజీలో..




## ఇండోనేషియాలో మళ్లీ ఆత్మాహుతి దాడి

- ఏడుగురు మృతి
- బైక్‌పై వచ్చిన ఇద్దరు ఉగ్రవాదులు
- అప్రమత్తమైన భద్రతా సిబ్బంది

సురాబయా: బాంబు పేలుడుతో ఇండోనేషియాలోని సురాబయా నగరం మరోసారి దద్దరిల్లింది. ఆదివారం ఇదే నగరంలో మూడు చోట్ల ఆత్మాహుతి దాడులు జరిగి 13 మంది అమాయక ప్రజలు బలైన విషయం తెలిసిందే. 24 గంటలు గడవకముందే మరో బాంబు పేలుడు చోటుచేసుకుంది. సురాబయాలోని పోలీస్ హెడ్‌క్వార్టర్స్ వద్ద మోటార్‌సైకిల్‌పై వచ్చిన ఇద్దరు ఉగ్రవాదులు తమను తాము పేల్చుకుని ఆత్మాహుతి దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో ఏడుగురు చనిపోయినట్లు ఇండోనేషియా మీడియా వెల్లడించింది.

ఇద్దరు వ్యక్తులు బైక్‌పై హెడ్‌క్వార్టర్స్ వద్దకు తరువాయి 2లో

## క్రీడలకు పెద్దపీట

క్రీడాకారులకు 48, 96 పాయింట్ల కేటాయింపు

ప్రభుత్వం కీలక నిర్ణయం




హైదరాబాద్: రాష్ట్రంలో క్రీడల ప్రోత్సాహానికి పెద్దపీట వేస్తోన్న తెలంగాణ ప్రభుత్వం ఆ దిశగా సోమవారం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ ఉద్యోగాల్లో క్రీడాకారులకు 2 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. రోస్టర్ విధానంలో క్రీడాకారులకు 48, 98 పాయింట్లు కేటాయిస్తున్నట్టు రాష్ట్ర క్రీడల శాఖ తన ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈ సందర్భంగా సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో క్రీడల శాఖ కార్యదర్శి బుర్రా వెంకటేశం మాట్లాడుతూ.. ఈ రిజర్వేషన్లు 29 రకాల క్రీడాకారులకు వర్తింప జేయనున్నట్టు వెల్లడించారు. అలాగే, రోస్టర్ విధానంలో ప్రతి వంద ఉద్యోగాల్లో 48వ పోస్టు, 98వ పోస్టు క్రీడాకారులకే ఇస్తామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర క్రీడల శాఖ మంత్రి పద్మారావు తదితరులు పాల్గొన్నారు.

# బిల్డర్ పెంటకోట సుబ్రమణ్యంపై చర్యలు తీసుకోవాలి

## నాణ్యతలోపం వలనే గోడ కూలిపోయింది



అనకాపల్లి : అనకాపల్లి పట్టణంలోని రఘురాం లే అవుట్‌లో నాసిరకం నిర్మాణాలు చేపట్టిన బిల్డర్ పెంటకోట సుబ్రమణ్యంపై చర్యలు తీసుకోవాలని ప్లాట్ల్ కొనుగోలు చేసిన, యజమానులు డిమాండ్ చేసారు. రఘురాం లే అవుట్‌లోని రోయల్ గ్రాంట్ అపార్ట్‌మెంట్‌లో సోమవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో బాధితులు కాండ్రేగుల పరమేష్, బుద్ద ఈశ్వర అప్పలనాయుడు, నారాయణనాయుడు, శ్రీనివాసరావు, తదితరులు మాట్లాడారు. గతంలోనే నాశిరకం నిర్మాణాలు చేపడుతున్నారని చర్యలు తీసుకోవాలని జీవిఎంసీ అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. కాని వారు అమ్ముడుపోవడం వలన, ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఆదివారం కొద్దిపాటి వర్షానికే అపార్టుమెంట్ ప్రహారీ గోడ కూలిపోయిందని, అపార్డుమెంట్‌లో నివసిస్తున్న వారు తీవ్ర ఆందోళనకు గురైయ్యారని, ఈ అపార్ట్‌మెంటలో 45 ఫ్లాటులు, 200 మంది నివాసితులు ఉన్నారని, భారీ వర్షాలు పడితే అపార్ట్‌మెంట్ కూలిపోయి ప్రాణనష్టం జరిగితే బాధ్యత అధికారుల, ప్రజా ప్రతినిధులా, బిల్డరా ఎవరు వహిస్తారని ప్రశ్నించారు. ఈవిషయాన్ని జిల్లాకలెక్టర్‌కి , సిఎం చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకువెళ్తామన్నారు. సుబ్రమణ్యం కనస్ట్రక్షన్ పేరుతో నిర్మించిన అన్ని అపార్టుమెంట్‌లపై విచారణ జరపాలని డిమాండ్ చేశారు. గతంలో ఫిర్యాదుచేసిన పట్టించుకోని అదికారులపై చర్యలు తీసుకోవాలన్నారు. గోడ కూలిపోవడంతో గతంలో మేము చేసిన ఫిర్యాదులు నిజమయ్యాయని, రుజవైందన్నారు. ఇప్పటికైనా నియమాలను ఉల్లఘించి వ్యవహరిస్తున్న బిల్డర్ పై చర్యలు తీసుకోవాలన్నారు. అపార్టుమెంట్ నిర్మాణానికి ముందు ఆకర్షణీయమైన బ్రోచరులను, తయారు చేసి బ్రోచర్‌లో అన్ని వసతులు కల్పిస్తామని చెప్పి, మోసం చేసిన బిల్డర్‌ను విచారించి, తగు చర్యలు తీసుకోవాలని కోరారు. అపార్ట్‌మెంట్ నిర్మాణంలో ఇచ్చిన హామీలన్నీ అమలు చేసేలా అధికారులు చొరవ తీసుకోవాలన్నారు. లేకుంటే బిల్డర్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆందోళనకు దిగాల్సి ఉంటుందని హెచ్చరించారు.



## బి.సి రుణాలకు 25 వరకు గడువు

విజయనగరం: జిల్లాలోని బి.సి, కాపు, యంబిసి, వైశ్య కార్పొరేషన్లు, ఇబిసి మరియు 11 బిసి ఫెడరేషన్ల లబ్ధిదారులు స్వయం ఉపాధి పథకాల కోసం ఆఈన్‌లైన్ ద్వారా పేర్లు నమోదు చేసుకునేందుకు ఈ నెల 25వ తేదీ వరకు గడువు పెంచడం జరిగిందని జిల్లా వెనుక బడిన తరగతుల సేవా సహకార సంఘం కార్యనిర్వాహక సంచాలకులు ఆర్.వి.నాగమణి తెలిపారు.

1028-19 సం.లకు స్వయం ఉపాధి పథకాల కోసం సబ్సిడీ రుణాలు పొందేందుకు దరఖాస్తుదారులు ఎపి.ఓబిఎంఎంఎస్ ద్వారా తమ పేరును ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ అవకాశం అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగపర్చుకోవాలని కోరారు.

## ఆర్థిక ప్రణాళికపై అవగాహన

విజయనగరం: పోలీసులు చక్కని ఆర్థిక ప్రణాశికలతో ముందుకు వెళితే ఆర్థిక పర సమస్యలుండవని, అందుకే వారికి అవగాహన కల్పించేందుకు పొదుపు, మదుపు అనే అంశంపై శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్నామని డిఎస్పీ సి.హెచ్.జి.వి. ప్రసాద్ అన్నారు. సోమవారం విజయనగరం మండలంలోని సారిపిల్లి గ్రామంలో శిక్షణ పొందుతున్న కానిస్టేబుళ్ళకు అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంల్లో 5వ స్థానంలో ఉన్న రాజాంకు చెందిన ధృవీకరించబడిన ఆర్థిక నిపుణులు సత్యనారాయణ గుప్తాను జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పిలిపించమని అన్నారు. ఆర్థికనిపుణులు సత్యనారాయణ గుప్తా మాట్లాడుతూ...ప్రతీ నెల మనం పొందే జీతంలో ఒక ప్రణాళిక ప్రకారం ఆదా చేయాలని తద్వారా అవసరమైన అన్నింటినీ సులభంగా పొందవచ్చని అన్నారు. జీవిత భీమ, ఆరోగ్య భీమా, మ్యుట్యువల్‌ఫండ్స్‌మొత్తాన్ని మ్యుట్యువల్‌ఫండ్స్‌లో దీర్ఘకాలం పెడితే బాంకుల కంటే ఎక్కువ మొత్తాన్ని పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిటిసి సిహెచ్.వి.ప్రసాద్, సిఐలు శేఖర్‌బాబు, రిజర్వు ఇన్స్పెక్టర్ రమేష్, ఎస్ఐలు వేంకటేశ్వరరావు, మురళి సంఘమేశ్వరరావు, రాజు, పరంజ్యోతి, ప్రసాద్, ఆర్ఎస్ఐ మురళీకృష్ణ తదితర సిబ్బంది అధికారులు పాల్గొన్నారు.

## కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ ఎన్నికల నోటిఫికేషన్

విజయనగరం: శ్రీకృష్ణాజ్యుడీషియల్ స్టాఫ్ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ పాలకవర్గ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదలైందని జిల్లా కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ అసిస్టెంట్ రిజిస్ట్రార్ పి.సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 19వ తేదీ ఉదయం 10 గంటలనుండి సాయంత్రం 6 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ, 20వ తేదీ ఉదయం నుండి వాటి పరిశీలన, 21వ తేదీ 10 గంటలనుండి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్ల ఉపసంహణ, 27వ తేదీ ఉదయం 7 గంటలనుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఎన్నిక జరుగుతుందని ఆయన తెలిపారు. అనంతరం ఓట్ల లెక్కింపు ప్రక్రియ మొదలౌతుందన్నారు. ఈ ఎన్నిక ప్రదీప్‌నగర్‌లోక్షసాయి శ్రీనివాస రెసిడెన్సీ నందుగల సంఘం ప్రధాన కార్యాలయంలో నిర్వహిస్తామన్నారు. సభ్యులందరూ ఎన్నికల్లో పాల్గొనాలని కోరారు. 29వ తేదీన అధ్యక్ష, ఉపాధ్యక్ష, ఇతర కార్యవర్గ సభ్యుల ఎన్నిక నిర్వహిస్తామన్నారు.

## భారీ ఎత్తున సంఘీభావ పాదయాత్ర

విజయనగరం : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి ప్రజాసంకల్పయాత్ర 2000 కిలోమీటర్లు పూర్తిచేసిన సందర్భంగా సోమవారం ఉత్తరాంధ్ర జిల్లాల కన్వీనర్, ఎమ్మెల్సీ కోలగట్ల వీరభద్రస్వామి భారీ ఎత్తున సంఘీభావ పాదయాత్ర నిర్వహించారు.

ఈ పాదయాత్ర విజయనగరం పట్టణంలో కోట జంక్షన్ నుండి మూడు లాంతర్లు,అమ్మవారి ఆలయం,గంట స్తంభం, కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయం, యస్. బి. ఐ., మైయిన్ బ్రాంచ్, యం. ఆర్. ఓ. ఆఫీసు, చిన్నవీది, రంగిరీజు వీధి గుండా న్యూపూర్ణ వరకు సుమారు ఆరువేల మందితో నిర్వహించారు. ఈ పాదయాత్రలో వైఎస్సార్సీపీ కార్యకర్తలు, నాయకులు, కుటుంబసభ్యులు భారీ స్థాయిలో సిబ్బంది పాల్గొన్నారు.

## ఆధునికపనిముట్లతో అధిక ఆదాయానికి ఆసరా

### జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ డాక్టర్ శోభ స్వాతిరాణి




విజయనగరం: అన్ని కులాలకు చెందిన చేతివృత్తుల వారికి ఆధునిక పనిముట్లు అధ్భుత వరంగా సహకరిస్తాయని జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ డాక్టర్ శోభ స్వాతిరాణి పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఆమోధ్యామైదానంలో సుమారు 50 కంపెనీల సహకారంతో బిసి కార్పరేషన్ ఏర్పాటు చేసిన ఆధునిక పనిముట్లు ప్రదర్శనకు ఆమె ముఖ్య అతిధిగా పాల్గొని రాష్ట్ర ప్రభుత్వం ఎస్.సి, ఎస్.టి, బిసిలకే కాకుండా చేతివృత్తిపనివారికి కూడా ప్రోత్సహించడానికి ఆదరణ పథకం ప్రవేశపెట్టిందని గుర్తుచేశారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలు ఆర్జించే విధంగా ఆధునికి పనిముట్లు అందించటానికి ఏర్పాటు చేసిన ఈ ప్రదర్శననుసద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర విభజన తర్వాత ఆర్థిక పరిస్థితి బాగాలేనప్పటికి చేతివృత్తుల వారు సామాజికంగా, ఆర్థికంగా ఎదగాలన్న సత్సంకల్పంతో ప్రభుత్వం70 శాతం సబ్సిడీతో 10 వేల రూ.లు నుండి 30 వేల రూపాయల వరకు యూనిట్లను అందజేస్తుందన్నారు. లబ్దిదారు తన వాటా కేవలం 10 శాతం చెల్లిస్తేసరిపోతుందని, మిగిలిన 20 వాతం జాతీయ వెనుక బడిన తరగతుల ఆర్థిక, మరియు అభివృద్ధి సంస్థ రుణంగా మంజూరు చేస్తుందన్నారు. అర్హులైన అబ్దిదారులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలి సూచించారు. సంయుక్త కలక్టర్ కె. వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ ప్రదర్శనలో వివిధ సంస్థలు ఏర్పాటుచేసిన ఆయా వర్గాల ఆధునిక పనిముట్లను సంబంధిత వర్గాలు ఎపరిశీలించి నాణ్యమైన పనిముట్లను ఎంపిక చేసుకోవాలని, ముందుగా ప్రజాసాధికారక సర్వే నుండి లబ్దిదారులు నమోదు చేసుకుని ఆన్‌లైన్‌లో యూనిట్ల మంజూరుకు దరఖాస్తు చేసుకోవవాలని తెలిపారు. ఎంపిక చేసుకున్న పనిముట్లు వివరాలను ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవడం వలన అవే పనిముట్లు అబ్ధిదారులకు అందుతాయని జె.సి. వివరించారు. ఈ ఆధునిక పనిముట్లు ప్రదర్శన లబ్దిదారులకు ఎంతో మేలు చేకూర్చనున్నందున హాజుకాని వారికి తెలియజేయాలని కోరారు. సభకు అధ్యక్షత వహించిన స్థాని శాసన సభ సభ్యులు మీసాల గీత మాట్లాడుతూ చేతివృత్తుల వారు తక్కువ వ్యయంతో ఎక్కువ ఆదాయం పొంది అభివృద్ధి చెందాలన్న ఆశయంతో ముఖ్యమంత్రి చేతివృత్తులను ప్రోత్సహిస్తున్నారని ఈ అవకాశాన్ని సద్వినియోగపర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌ఎడిఎ పి.డి కె.సుబ్బారావు, బిసి కార్పరేషన్ కార్యనిర్వాహక సంచాలకులు నాగరాణి, బిసి సంక్షేమ అధికారి ఖుష్బూకొఠారి, రజక ఫెడరేన్ ఛైర్మన్ ఆర్.నారాయణ, సాగర, ఉప్పర ఛైర్మన్ సాగరబోయిన ఏడుకొండలు, నాయి బ్రాహ్మణ ఫెడరేషన్ సంచాలకులు ఎం.రమణ, రజక, వడ్డెర, విశ్వబ్రాహ్మణ, చేనేత, కల్లుగీత కాఇ్మకులు వివిధ సంఘాల నుంచి పెద్దఎత్తున లబ్ధిదారులు వచ్చారు.

## రైతుబజారు రోడ్ల విస్తరణపై వివిధ పార్టీల వినతి

విజయనగరం: స్థానిక ఆర్ అండ్ బి దగ్గర రైతుబజారు రోడ్ల విస్తరణ పేరుతో కూలగొట్ట వద్దని తద్వారా వినియోగదారులు, వ్యాపారులు నష్టపోతారని లోక్ సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు భీశెట్టి బాబ్జీ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు సంయుక్త కలక్టర్ వెంకటరమణారెడ్డికి సోమవారం జరిగని గ్రీవెన్స్ సెల్‌లో వినతి పత్రం అందించారు. మంచి మనసుతో వ్యవహరిస్తే 66 లడుగుల రోడ్డు విస్తరణకు అంతా సిద్ధమేనని తెలిపారు.

ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ పార్టీ నాయకులు రొంగలిపోతన్న,బిఎస్.పి. , సి.పి.ఐ పార్టీ నాయకులు అచ్చిరెడ్డి, ఎం.కామేశ్వరరావు ఇతరపార్టీ నాయకులు భానుమూర్తి, రెడ్డి శంకరరావుశ్రీనివాసరావు, పి.వి.రమణ తదితరలు పాల్గొన్నారు. అనంతరం కలక్టర్ ఆఫీసు వద్ద ఉన్న గాంధీ విగ్రహం వద్ద రైతులకు న్యాయం చేమాలని నినాదాలు ఇచ్చారు.

## భార్య మౌన పోరాటం... రానని భర్త తీర్మానం

భోగాపురం: ఆమె భర్త ఆచూకీ కోసం మౌనపోరాటం చేపట్టింది. స్థానిక కొమ్మూరి వీధికి చెందిన అళ్ళ సంతోష్‌పై , విజయనగరం అయ్యన్న పేటకు చెందిన ఇల్లా స్వాతి పోలీసులకు ఫిర్యాదు చేసింది. తన భర్త తనని మోసం చేయడానికి ప్రయత్నిస్తున్నాడని..నన్ను పట్టించుకోవటం లేదని పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు శనివారం ఇచ్చిన ఫిర్యాదుపై వివరాలు సేకరణలో ఉన్నారు.

ఈ లోగా తనకు భర్త కావాలనిఇంటిముందు బైటాయించింది. ఎవరు ఎన్ని చెప్పినా కదలలేదు. చివరకు పోలీసులు స్టేషన్‌కు తీసుకువచ్చారు. నచ్చజెప్పారు. అయినా కదలల్లేదు.

దాంతో సంతోష్‌ను వెదికి పట్టుకువచ్చారు. భర్తను విచారించగా ఆమెతో నేను కాపురం చేయలేను ప్రతీ దానికి చనిపోతానని బెదిరిస్తుందని ...ఎంత చెప్పినా, ఏమీ చేసినా మొండికేస్తుందని చెప్పాడు. పోలీసులు ఇద్దరికీ కౌన్సిలింగ్ చేశారు.

ఇక ఇరువురి కుటుంబ సభ్యులను పిలిచి విచారిస్తామని తెలిపారు.

మొదటి పేజీ తరువాయి

## ప్రజల గుండెల్లో జననేత కొలువు

జగన్ విని మరిచిపోలేదు. నాలుగు రోజుల కిందట కృష్ణాజిల్లా పెడన నియోజకవర్గంలో గుర్తుచేయడంతో పాటు పాదయాత్రలో పలుమార్లు ప్రస్తావించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయకుండా పేద విద్యార్థుల ప్రాణాలు తీసుకుంటున్న ప్రభుత్వ తీరును ఎండగట్టడంతో పాటు ప్రజలు పడుతున్న వేదనకు జగన్ చలించిపోతున్నారు. ఎంత భారమైనా సరే.. పేద విద్యార్థులను నేను చదివిస్తానని హామీ ఇస్తూ బాధ్యతను భుజానికెత్తుకుంటున్నారు. మనసున్న ఓ నాయకుడు ప్రజల్లోకి వెళ్లి వారి కష్టాలు ప్రత్యక్షంగా చూస్తే ఎలా స్పందిస్తారో అనడానికి ఈ ఉదంతమే ఉదాహరణ. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా సంకల్ప యాత్ర ద్వారా నిత్యం ప్రజలతో మమేకమవుతూ...వారి కష్టాలపై స్పందిస్తూ పాదయాత్ర కొనసాగిస్తున్నారు. పాదయాత్ర అంటే కేవలం నడక కాదని, ప్రజల గుండెల్లోకి చేరుకునే రీతిలో స్పందించే నేతగా గుర్తింపు పొందడానికి ఇదే సాధనమని ఆయన త్రికరణ శుద్ధిగా నమ్ముతున్నారు.

### రైతు సంక్షేమమే ప్రాణం

చంద్రబాబు ప్రభుత్వం రైతులను అన్ని విధాలుగా మోసం చేసింది. అన్యాయం చేసింది. వారి కష్టాలకు అడ్డుకట్ట వేయాలి. రైతు దర్జాగా బతికే పరిస్థితి కల్పించడం మన ముందు ఉన్న తక్షణ కర్తవ్యం అని జననేత తన భవిష్యత్ ప్రణాళికను చెబుతారు. నాయకుడు అనుక్షణం ప్రజల గురించే ఆలోచించడం చాలా అరుదు. జగన్ అనుక్షణం ప్రజలు, వారి బాగోగుల గురించే ఆలోచిస్తారు. అందరూ బాగుండాలని తపనపడతారు. దానికోసం ఎంతకైనా తెగించే గుణం ఆయన సొంతం. ఎంత కష్టాన్నయినా భరించే శక్తి ఆయన ప్రతి చర్యలోనూ ప్రత్యక్షంగా కనిపిస్తుంది అని పాదయాత్రను పరిశీలిస్తున్న రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

### ప.గోదావరి జిల్లాలో జగన్ పాదయాత్ర ప్రారంభం

పశ్చిమ గోదావరి జిల్లాలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజా సంకల్ప పాదయాత్ర సోమవారం ప్రారంభమైంది. దెందులూరు నియోజవర్గంలోని ఏలూరు గ్రామీణ మండలంలోకి జగన్ ఆదివారం సాయంత్రం ప్రవేశించారు. నేటి ఉదయం కొవ్వాడలంక వద్ద నుంచి పాదయాత్ర ప్రారంభించారు. శ్రీపర్రు, మాదేపల్లి మీదుగా పాదయాత్ర సాగుతోంది. జగన్ పాదయాత్ర జిల్లాలో ప్రవేశించిన సందర్భంగా వైకాపా నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగత ఏర్పాట్లు చేశారు. రహదారికి ఇరువైపుల ప్లెక్సీలు కట్టారు. రహదారి ఇరుపక్కలా ప్రజలకు అభివాదం చేసుకుంటూ జగన్ ముందుకు కదలారు. పాదయాత్ర రెండువేల కిలోమీటర్ల పూర్తన సందర్భంగా ఏలూరు గ్రామీణ మండలం మాదేపల్లివద్ద పైలాన్‌ను ప్రారంభించిన అనంతరం బహిరంగ సభ నిర్వహిస్తారు.

## సుప్రీంకు 'కావేరి' ముసాయిదా సమర్పణ

ఫిబ్రవరి 16 తీర్పుకు అనుగుణంగా ఉందా అనే దానినే తాము మే 16న నిర్ధారిస్తామని తెలిపింది.

అంతకుముందు విచారణ సందర్భంగా.. తీర్పులో పేర్కొన్న స్కీమ్ అనే పదానికి అర్థ మేమిటో తెలుపాలంటూ ఆ గడువు ముగిసిన సమయంలో కేంద్రం కోరటంతో సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. స్కీమ్ అనే మాటకు గతంలో కావేరి నదీజలాల వివాదంపై కేంద్రం ఎలాంటి చర్యలు తీసుకున్నదో, ఆ విధంగానే కావేరి నిర్వాహక మండలి, కావేరి నియంత్రణా మండలిని ఏర్పాటు చేయాలని స్పష్టం చేసింది. ఇందుకు 3 నెలల గడువు కావాలని కేంద్రం కోరిన తోసిపుచ్చింది. మే 3 లోగా ముసాయిదా ప్రణాళికను సమర్పించాలని ఉత్తర్వులిచ్చింది. అయితే 3వ తేదీన విచారణ సమయంలో కర్నాటక అసెంబ్లీ ఎన్నికల ప్రచార కార్యక్రమాల్లో ప్రధాని మోదీ పాల్గొంటుండటంతో మంత్రివర్గ సమావేశం జరిపి ముసాయిదా ప్రణాళికను రూపాదించలేకపోయినట్లు కేంద్రం పేర్కొంది. కేంద్ర ప్రభుత్వ వాదనలను విన్న సుప్రీంకోర్టు ధర్మాసనం ఈనెల 14న ముసాయిదా ఎట్టి పరిస్థితుల్లోనూ ముసాయిదాను సమర్పించాల్సిందేనని కేంద్రానికి స్పష్టమైన ఆదేశాలిచ్చింది.

## ప్రధాని భాష ఇబ్బందికరంగా ఉంటోంది

అని మన్మోహన్ ఆ లేఖలో పేర్కొన్నారు. లేఖతో పాటు ప్రచారంలో మోదీ మాట్లాడిన వీడియో లింక్‌ను జత చేసి రాష్ట్రపతికి పంపించారు.ఓ

ఈ లేఖలో కాంగ్రెస్ నేతలు పి. చిదంబరం, ఆనంద్ శర్మ, అంబికా సోని, మల్లికార్జున ఖర్గే, మోతీలాల్ వోహ్రా, కమల్ నాథ్, అశోక్ గెహ్లాట్, దిగ్విజయ్ సింగ్, ముకుల్ వాస్నిక్, కరణ్ సింగ్‌లు సంతకాలు చేశారు. ఈ సందర్భంగా మన్మోహన్ మాట్లాడుతూ... కాంగ్రెస్‌ను దెబ్బతీయాలని భాజపా తీవ్రంగా ప్రయత్నిస్తోంది. దేశంలో కెల్లా అత్యంత ప్రాచీన పార్టీ కాంగ్రెస్. ఇన్నేళ్ల కాలంలో మా పార్టీ ఎన్నో ఒడుదొడుకులను ఎదుర్కొంది. అయినా ఎక్కడా తగ్గలేదు. పార్టీకి ఎదురైన ఆటంకాలను దృష్టిలో పెట్టుకుని ఎంతో ధైర్యంగా ముందుకు సాగింది అని తెలిపారు.

## ఇండోనేషియాలో మళ్లీ ఆత్మాహుతి దాడి

వచ్చారు. సెక్యూరిటీ చెక్‌పాయింట్ వద్ద పోలీసులు వారిని ఆపి తనిఖీలు చేయడం ప్రారంభించారు. ఇంతలోనే వారు తమను తాము పేల్చుకుని ఆత్మాహుతికి పాల్పడ్డారు. ఉగ్రవాదుల్లో ఓ మహిళ కూడా ఉంది అని ఈస్ట్ జావా పోలీసు అధికార ప్రతినిధి ఒకరు తెలిపారు. ఆదివారం జరిగిన దాడులు మరవకముందే మరో ఉగ్రవాది జరగడంతో స్థానికులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. మరోవైపు భద్రతాసిబ్బంది అప్రమత్తమై నగరవ్యాప్తంగా ముమ్మర తనిఖీలు చేపడుతున్నారు.

ఇండోనేషియాలో రెండో అతిపెద్ద నగరమైన సురాబయలో ఆదివారం మూడు చర్చిల్లో వరుస పేలుళ్లు జరిగాయి. వీటిని ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురు ఉగ్రవాదులు చేపట్టారు. ఇద్దరు కుమార్తెలతో కలిసి తల్లి ఓ చర్చిలో దాడికి తెగబడగా.. 16, 18 ఏళ్ల వయసున్న కుమారులు, తండ్రి మరో రెండుచోట్ల పేలుళ్లు జరిపారని వివరించారు. వీరంతా తమ ముష్కరులేనని ఇస్లామిక్ స్టేట్ (ఐఎస్) ప్రకటించింది. ఈ దాడుల్లో 13 మంది మరణించగా.. మరో 41 మంది గాయపడ్డారు.

## 'కన్నా' లక్ష్మినారాయయణ నియామకంపై నేతల అసంతృప్తి

### ఏపీ భాజపాలో ముసలం

### ఏపీలో స్వతహాగా బలపడాలని భాజపా యోచన

: ఆంధ్రప్రదేశ్ భాజపా అధ్యక్షుడిగా కన్నా లక్ష్మీనారాయణ ఎంపిక ఆ పార్టీలో తీవ్ర అలజడి రేపింది. సోము వీర్రాజుకు అవకాశం ఇవ్వకపోవటాన్ని నిరసిస్తూ ఉభయ గోదావరి జిల్లాల్లో కొందరు నేతలు తమ పదవులకు రాజీనామాలు చేస్తున్నట్లు సమాచారం. పార్టీలో మొదటి నుంచి ఉంటున్న వారిని కాదని... కాంగ్రెస్ నుంచి వచ్చిన వారికి పదవి కట్టబెట్టడాన్ని వారు తప్పుబడుతున్నారు. అయితే ఇలాంటి వాటికి కేంద్ర నాయకత్వం పెద్దగా ప్రాధాన్యం ఇవ్వదని పార్టీ ముఖ్యనేతలు చెబుతున్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో గత ఎన్నికల సమయంలో తెదేపా- భాజపా కలిసి పోటీచేసిన సంగతి తెలిసిందే. అయితే ఇటీవల మారిన పరిణామాల నేపథ్యంతో భాజపాతో తెదేపా తెగదెంపులు చేసుకున్న సంగతి విదితమే. దీంతో ఏపీలో స్వతహాగా బలపడాలని భాజపా యోచిస్తోంది. రాష్ట్రంలో పెద్దగా బలం లేకపోయినా కేంద్రంతో పాటు దేశంలోని అత్యధిక రాష్ట్రాల్లో అధికారంలో ఉంది. ఆర్ఎస్ఎస్ హిందూత్వ పునాదులపైనే ఆ పార్టీ ఆధారపడి నడుస్తుంటుంది. పార్టీలో ముఖ్య పదవులకు సైతం వీటి ప్రాతిపదికగానే ఎంపిక జరుగుతుంది.

అయితే ఆంధ్రప్రదేశ్ భాజపా సారథిగా కన్నా లక్ష్మీనారాయణకు అవకాశం ఇవ్వటం 'కమలం' నేతల్ని ఒకింత ఆశ్చర్యానికి గురిచేసింది. హరిబాబు రాజీనామా తర్వాత అధ్యక్ష ఎంపికపై చర్చ సమయంలో కన్నా పేరు ప్రతిపాదనకు వచ్చినా.... ఆయన కాంగ్రెస్ నుంచి వచ్చారు కాబట్టి ఇవ్వరనే అభిప్రాయం వ్యక్తమైంది. కానీ అనూహ్యంగా ఆయన పేరునే అధిష్టానం ఖరారు చేసింది. ఇది సంప్రదాయ భాజపా వాదుల్లో అసంతృప్తికి కారణమైంది. ముఖ్యంగా పార్టీ అధ్యక్ష పదవిపై గంపెడాశలు పెట్టుకున్న సోము వీర్రాజుకు తీవ్ర నిరాశ కలిగించింది.

సోము వీర్రాజుకు ఎన్నికల నిర్వహణ కమిటి కన్వీనర్ బాధ్యతలు అప్పగించారు. అయితే ఆయన అధ్యక్ష పదవి కోరుకున్నారు. అది నెరవేరకపోవటంతో అసంతృప్తికి లోనై అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. తన ఫోన్ స్విచాఫ్ చేశారు. గోదావరి జిల్లాలకు చెందిన నేతలు సోముకు అధ్యక్ష పదవి ఇవ్వకపోవటాన్ని నిరసిస్తూ తమ పదవులకు రాజీనామాలు చేస్తు న్నారు.

కన్నాపై వ్యక్తిగతంగా ఎవరికీ విభేదాలు లేకపోయినా... దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీలో ఉండి వచ్చిన వారికి పదవి ఇవ్వటం సరికాదనే అభిప్రాయం వారిలో వ్యక్తమవుతోంది. అదీగాక కన్నా లక్ష్మీనారాయణ వైసీపీలో చేరేందుకు రంగం సిద్ధం చేసుకున్న తరుణంలో ఆయన్ని ఆపి పదవి ఇవ్వటమేంటని ప్రశ్నిస్తున్నారు. సాధారణంగా బీజేపీ నుంచి ఎవరు బయటకు వెళ్లిపోయినా వారిని ఆపే సంప్రదాయం లేదు. ఉత్తర ప్రదేశ్‌లో కళ్యాణ్ సింగ్, మధ్యప్రదేశ్‌లో ఉమా భారతి, కర్నాటకలో యడ్యూరప్ప వంటి వారు ముఖ్యమంత్రులుగా పనిచేసిన తర్వాత పార్టీని వీడారు. అయినా వారిని ఆపేందుకు పెద్దగా ప్రయత్నించలేదు. వారే మళ్లీ పార్టీలోకి తిరిగివచ్చారు. అలాంటిది భాజపా మూల సంబంధం లేని వ్యక్తి పార్టీ నుంచి వెళ్లిపోతుంటే పట్టుబట్టి ఆపడం... ఇపుడు రాష్ట్ర అధ్యక్షునిగా నియమించటం ఏమిటనే ప్రశ్నలు వారి నుంచి వస్తున్నాయి.

# కమలనాధుల రాష్ట్ర అధ్యక్షుడు 'కన్నా'కు అభినందనలు

భారతీయ జనతా పార్టీ నగర కార్యాలయంలో సోమవారం బీజేపీ నగర ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా నగర మాజీ అధ్యక్షుడు పి వి నారాయణ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు ఆంధ్రప్రదేశ్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షునిగా నియమితులైన రాష్ట్ర మాజీ మంత్రి కన్నా లక్ష్మీ నారాయణ, బీజేపీ రాష్ట్ర ఎన్నికల కమిటీ కన్వీనర్‌గా నియమితులైన బీజేపీ సీనియర్ నాయకుడు సోము వీర్రాజుకు అభినందనలు తెలియచేసారు. ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర నాయకులు ప్రకాష్ రెడ్డి, నరేంద్ర ప్రకాష్ , ఉపాధ్యక్షుడు దుర్గరాజు, శ్రీమతి సుహాసిని ఆనంద్, నగర ప్రధాన కార్యదర్శులు అప్పల కొండ యాదవ్, రవీంద్ర రెడ్డి, మైనారిటీ మోర్చా రాష్ట్ర నాయకుడు ఆల్బర్ట్, అజయ్ కుమార్, మహిళా మోర్చా నాయకురాలు పావని, నగర నాయకులు మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రన్న బీమా పరిహారం పంపిణీ



భీమునిపట్నంః భీమిలి డివిజన్ పరిధి 27వ వార్డులో ఇటీవల మరణించిన వాకాడ బంగారుబాబు నామినీ అయిన అరుణమ్మకి రెండు లక్షల చంద్రన్న బీమా బాండు భీమిలి తగరపువలస డివిజన్ టిడిపి అధ్యక్షుడు గంటా నూకరాజు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాసరపు నాగరాజు, గిడుతూరి శ్రీనివాసరావు, కొక్కిరి అప్పన్న , దాసరి వెంకటేష్ , జన్మభూమి సభ్యులు, బీమా మిత్ర పోతిన వెంకట లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పోలవరం, పట్టిసీమల సందర్శనకు బయలుదేరిన రైతులు




భీమునిపట్నం : పోలవరం, పట్టిసీమ ప్రాజెక్టులను భీమిలి మండలంలోని రైతులు సందర్శించారు. మండలంలోని లక్ష్మీ పురం, తాళ్ళవలస్, టి.నగరపాలెం, నారాయణ రాజుపేట, మజ్జివలస, సింగనబంద తదితర గ్రామాలలో రైతులను జలవనరుల శాఖ అధికారులు ప్రత్యేక బస్సులో తీసుకుని వెళ్ళారు. అక్కడ ప్రాజెక్టుల వల్ల రాష్ట్రానికి మంచి ప్రయోజనాలు ఉన్నట్లు చెప్పారు.
ఇంకా ఈ కార్యక్రమంలో మండల తెలుగు యువత అధ్యక్షుడు గాడు తాతినాయుడు, సర్పంచ్ పొట్నూరు రాము, బమ్మిడి బంగారు నాయుడు తదితరులు బస్సులో ప్రాజెక్టులు సందర్శించిన వారిలో ఉన్నారు.

## నైపుణ్యా శిక్షణ ఉపాధిని చేరువ చేస్తుంది

**వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు**




*సదస్సునుద్దేశించి ప్రసంగిస్తున్న వీసీ నాగేశ్వర రావు*

విశాఖపట్నం : విద్యార్థులకు అందించే నైపుణ్య శిక్షణ వారిని ఉపాధికి చేరువ చేస్తుందని ఏయూ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు అన్నారు. ఉదయం ఏయూ కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్‌లో విద్యార్థులకు 'అప్లికేషన్స్ డెవలప్‌మెంట్ యూజింగ్ జావా అండ్ మీన్ స్టాక్' నాలుగు వారాల శిక్షణ తరగుతులను ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ఏయూలో ప్రత్యేకంగా సీమెన్స్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను ఏర్పాటు చేసామన్నారు. దీనిలో విద్యార్థులకు నిరంతరం తర్ఫీదును అందించడం సాధ్యపడుతుందన్నారు.

ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.ఎస్ అవధాని మాట్లాడుతూ నేడు మార్కులు సాధించడంతో పాటు మెరుగైన నైపుణ్యాలను కలిగి ఉండటం ఎంతో అవసరమన్నారు. నేడు ప్రజల అవసరాలు మారిపోతున్నాయని, స్మార్ట్ సేవలు అవసరమన్నారు. మెరుగైన జ్ఞానాన్ని పొందడానికి కృషిజరగాలన్నారు.

విభాగాధిపతి ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మాట్లాడుతూ పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా విద్యార్థులను మలచడం జరుగుతోందన్నారు. గత ఏడాది సైతం విద్యార్థులకు ఇంటర్న్‌షిప్‌ను ఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు. సదస్సు కన్వీనర్ కె.వెంకట రావు మాట్లాడుతూ విశ్వవిద్యాలయ స్థాయిలో ఇటువంటి సదస్సుల నిర్వహణ అరుదుగా జరుగుతోందన్నారు. వేసవిని సద్వినియోగం చేస్తూ విద్యార్థులకు అవసరమైన నైపుణ్య శిక్షణ అందించడం జరుగుతోందన్నారు.

# జర్నలిస్టుల క్రీడలు అభినందనీయం

- పాత్రికేయుల హౌసింగ్‌కు మరిన్ని నిధులు
- ప్రతి పాఠశాలకు క్రీడా మైదానం ఉండాల్సిందే
- అగనంపూడిలో 150 ఎకరాల్లో ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్
- విజెఎఫ్, సిఎంఆర్, రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలు ఘనంగా ప్రారంభం



విశాఖపట్నం : రాష్ట్రంలో జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు అన్నారు. సోమవారం ఇక్కడ పోర్టు స్టేడియంలో వైజాగ్ జర్నలిస్టుల ఫోరం, సిఎంఆర్ 4వ రాష్ట్ర స్థాయి అక్రిడేటెడ్ జర్నలిస్టుల క్రికెట్ పోటీలను మంత్రి గంటా ముఖ్యఅతిధిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జర్నలిస్టులందరికి త్రీ బెడ్ రూమ్ ఇళ్ళు నిర్మించి అందచేసేందుకు ఇప్పటికే బడ్జెట్‌లో 100 కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. అవసరమైతే మరో 100 కోట్లు కేటాయించడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు ఆమోదం తెలిపారన్నారు.జర్నలిస్టులు నిరంతర శ్రామికులని, వారు అహొరాత్రులు శ్రమించి రాష్ట్రాభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. విద్య, వైద్యంతో పాటు ఇతర సదుపాయాలను జర్నలిస్టులకు కల్పిస్తామన్నారు. క్రమం తప్పకుండా నాల్గోసారి రాష్ట్ర స్థాయి క్రీడాపోటీలకు అతిధ్యం ఇవ్వడంతో పాటు ఇంటర్ మీడియా స్పోర్ట్స్ నిర్వహిస్తున్న వైజాగ్ జర్నలిస్టుల ఫోరం సేవలను మంత్రి గంటా కొనియాడారు. సభ్యుల సంక్షేమానికి వీజేఎఫ్ చేస్తున్న కృషి ప్రశంసనీయమని, ఇతర ప్రాంతాలకు వీజేఎఫ్ ఆదర్శనీయమన్నారు. రాష్ట్రంలో ప్రతి ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు విధిగా క్రీడా మైదానాలు వుండాల్సిందేనన్నారు. లేనిపక్షంలో అవసరమైన చర్యలు తీసుకోవడానికి ఇప్పటకే నిర్ణయించామన్నారు. విశాఖ జిల్లాలోని అగనంపూడిలో 150 ఎకరాల్లో ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ను నిర్మిస్తున్నామన్నారు. ఇది రాష్ట్రంలో క్రీడాకారులకు పూర్తి స్థాయిలో ఉపయోగపడు తుందన్నారు. గౌరవ అతిధిగా హాజరైన అనకాపల్లి ఎంపి ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ జర్నలిస్టులకు రాష్ట్ర స్థాయిలో క్రీడాపోటీలు నిర్వహించుకోవడం అభినందనీయమన్నారు. ప్రతి పాఠశాల్లోను, కళాశాల్లోను విధిగా క్రీడా మైదానాలు ఏర్పాటు చేయాలన్నారు. విశాఖ జిల్లా జర్నలిస్టులు ఇతర ప్రాంతాలకు ఆదర్శనీయంగా నిలిచారన్నారు. యలమంచిలి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు మాట్లాడుతూ జర్నలిస్టులు నిరంతరం సమాజం కోసం పాటు పడుతున్నారన్నారు. ఇపిడిసిఎల్ సిఎండి హెచ్‌వై దొర, హెచ్‌పిసిఎల్ ఇడి ప్రసాద్ శర్మ, ఎపి ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు జి సాంబశివరావు, సిఎంఆర్ గ్రూప్ సంస్థల అధినేత మావూరి వెంకటరమణ, స్వాతి ప్రమోటర్స్ అధినేత మేడపాటి కృష్ణారెడ్డి తదితర్లు మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు హాజరైన క్రీడాకారులు అందరికి అభినందనలు తెలిపారు. భవిష్యత్‌లో వీజేఎఫ్ చేపట్టనున్న కార్యక్రమాలకు తమ వంతు సహకారం అందిస్తామన్నారు. సభకు అధ్యక్షత వహించిన వైజాగ్ జర్నలిస్టుల ఫోరం అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ విశాఖ వేదికగా నాల్గోసారి రాష్ట్ర స్థాయి పోటీలకు అతిధ్యం ఇవ్వడం సంతోషం కల్గించిందన్నారు. సభ్యుల సంక్షేమానికి తమ పాలకవర్గం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. టోర్నీ చైర్మన్ ఎస్ దుర్గారావు మాట్లాడుతూ వారం రోజుల పాటు జరగనున్న ఈ టోర్నీలో 300 మంది క్రీడాకార్లు పాల్గొంటారన్నారు. వీరికి అన్ని సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. గాలిలోనికి బెలూన్స్ ఎగురవేసి మంత్రి గంటా టోర్నీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వీజేఎఫ్ ఉపాధ్యక్షులు ఆర్ నాగరాజ్ పట్నాయక్, టి నానాజీ, సంయుక్త కార్యదర్శి దాడి రవికుమార్, కోశాధికారి పిఎన్ మూర్తి, స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఉమాశంకర్ బాబు, సాంబశివరావు, నరసింహారావు, నాగబోయిన నాగేశ్వరావు, బాస్కర్, ప్రకాష్, రమణ, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



### పాత్రికేయుల పిల్లలకు

# స్కూల్ ఫీజులో 50% రాయితీ

**రాష్ట్ర మానవ వనరుల శాఖా మంత్రి గంటా శ్రీనివాసరావు**

విశాఖపట్నం: రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో ఉన్న పాత్రికేయులకు ఈ ప్రభుత్వం అండగా నిలబడుతుందని రాష్ట్ర మానవ వనరుల శాఖా మంత్రి గంటా శ్రీనివాసరావు తెలియచేసారు. సోమవారం ఉదయం విశాఖపట్నంలోని పోర్ట్ డైమండ్ జూబిలీ క్రీడా మైదానంలో వైజాగ్ జర్నలిస్ట్స్ ఫోరం (విజెఎఫ్) ఆధ్వర్యంలో జరుగుతున్న రాష్ట్ర స్థాయి అక్రిడిటేడ్ పాత్రికేయుల క్రికెట్ టోర్నీని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇతరులు ఆడుతుంటే ఆ క్రీడలను కవరేజ్ చేసే పాత్రికేయులు కూడా మైదానం లో క్రీడలను ఆడాలనే సంకల్పంతో గత నాలుగేళ్లుగా రాష్ట్ర స్థాయి పాత్రికేయుల క్రీడల పోటీలను నిర్వహిస్తున్న వైజాగ్ జర్నలిస్ట్ ఫోరమ్‌కు అభినందనలు తెలిపారు. అదే విధంగా తెలుగు దేశం పార్టీ ప్రభుత్వం పాత్రికేయులకు ఇళ్ల నిర్మాణానికై హామీ ఇచ్చిందని, దాన్ని నిలబెట్టుకునే విధంగా చర్యలు తీసుకుంటున్నట్టు ప్రకటించారు. విశాఖ జిల్లాలో పాత్రికేయులకు గతంలో కేటాయించిన ఇళ్ల స్థలాలపై ఉన్న సమస్యను కూడా తొలగించే ప్రయత్నం జరుగుతోందన్నారు.

## విజయసాయిరెడ్డి అభినందనలు



విశాఖపట్నం : రాష్ట్రస్థాయి జర్నలిస్టుల క్రీడాపోటీలు నిర్వహిస్తున్న వైజాగ్ జర్నలిస్ట్ ఫోరమ్‌ను రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి అభినందించారు. విజెఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు గంట్ల శ్రీనుబాబు, ఎస్. దుర్గారావుల నేతృత్వంలో పాలకవర్గ సభ్యులు విజయ సాయిరెడ్డి కలిసి టోర్నీకు హాజరు కావల్సిందిగా ఆహ్వానం పలికారు. ఈ నెల 16న తాను క్రీడా పోటీలకు హాజరవుతున్నారు. ఈ సందర్భంగా విజయసాయిరెడ్డి వి.జె.ఎఫ్. పాలకవర్గం ఘనంగా సన్మానించించి.ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు మళ్ల విజయప్రసాద్, తైనాల విజయప్రసాద్ వారితో వి.జె.ఎఫ్. ఉపాధ్యక్షులు ఆర్. నాగరాజు పట్నాయక్, కార్యవర్గ సభ్యులు ఇరోతి ఈశ్వరరావు, దివాకర్, ఎం.ఎస్.ఆర్. ప్రసాద్, గయాజ్, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## టిఎస్సార్ ఉచిత వైద్య సేవలు

విశాఖపట్నం: డా.టి.సుబ్బరామిరెడ్డి ఉచిత సంచార వైద్యశాలల ద్వారా సోమవారం 657 మందికి ఉచిత వైద్య సేవలందజేశారు. కంచరపాలెం, తాటిచెట్లపాలెం, ఏవిఎన్ కాలేజీ, దొండపర్తి, రైల్వే న్యూకాలనీ, సాకేత పురం తదితర ప్రాంతాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఎంపీ డా.టి.సుబ్బరామిరెడ్డికి వైద్యసేవలు పొందినవారు ధన్యవాదాలు తెలియజేశారు.

# గీతం వర్సిటీ నర్సింగ్ విద్యార్థినుల సందడి



విశాఖపట్నం: గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సస్ అండ్ రీసెర్చి (జిమ్‌సర్) కు అనుబంధంగా గల గీతం స్కూల్ ఆఫ్ నర్సింగ్ విద్యార్థినులు వార్షిక నర్సింగ్ కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. గీతం వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎమ్.ఎస్.ప్రసాదరావు గీతం ప్రో-వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ, గీతం నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.కనక లక్ష్మి, జిమ్‌సర్ వైద్యకళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్.పి.రావు, జిమ్‌సర్ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్యామ్‌ప్రసాద్ బాబు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.ఆంధ్రప్రదేశ్, ఒడిస్సా, మణిపూర్, కేరళ తదితర రాష్ట్రాలకు చెందిన విద్యార్థినులు పెద్దఎత్తున హాజరయ్యారు. నర్సింగ్ విద్యార్థినులతో సేవాప్రతిజ్ఞ చేయించారు. అనంతం వివిధ రాష్ట్రాల సంస్కృతులు ప్రతిబింబించేలా ప్రదర్శనలు ఇచ్చారు.



## జివిఎంసి గ్రీవెన్సుకు 154 ఫిర్యాదులు

విశాఖపట్నం :- జివిఎంసి ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్సుడేలో మొత్తం 154 ఫిర్యాదులు అందాయి. కమిషనర్ హరినారాయణన్ ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరిస్తూ వాటి పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అందిన మొత్తం 154 ఫిర్యాదులలో ప్రధాన కార్యాలయానికి సంబంధించి 57 ఫిర్యాదులు అందాయి. ఒకటవ జోన్ కు సంబంధించి 14, నాలుగవ జోన్‌కు సంబంధించి ఐదు, ఐదవ జోన్‌కు సంబంధించి 69, ఆరవ జోన్‌కు సంబంధించి 9 ఫిర్యాదులందాయి. వీటిలో టౌన్‌ప్లానింగ్ విభాగంకు సంబంధించి 27, ప్రజారోగ్యవిభాగానికి సంబంధించి 17 , ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి 50, యుసిడి విభాగానికి సంబంధించి 2, హార్టికల్చర్ విభాగానికి సంబంధించి ఒకటి, అదనపు కమిషనర్ (ఫైనాన్స్) విభాగానికి సంబందించి నాలుగు, అదనపు కమిషనర్ (జనరల్) / ఎస్టాబ్లిష్‌మెంట్ విభాగానికి సంబందించి రెండు, డిప్యూటి కమిషనర్ రెవిన్యూ విభాగంకు 25 , ఇతరులకు సంబంధించి 26 పిర్యాదులు అందాయి.

# వీధులు పరిశుభ్రంగా ఉంచండి

**జివిఎంసి కమిషనర్ హరినారాయణన్**



విశాఖపట్నం: జివియంసి పరిధిలోని 15వ వార్డు లో ఓపెన్ పాయింట్స్ లేకుండా వీధులు పరిశుభ్రంగా ఉంచండని కమిషనర్ హరినారాయణన్ ఆదేశించారు. క్షేత్ర పర్యటనలో భాగంగా సోమవారం ఆయన 15వ వార్డులో పర్యటించారు. వి.ఐ.పి రోడ్, టింపనీ స్కూల్ రోడ్‌లో బిల్డింగ్ డెబ్రిస్‌ను ఎప్పటికప్పుడు తొలగించి శుభ్రంగా ఉంచాలని పేర్కొన్నారు. రోడ్ మార్జిన్లు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ఖాళీ స్తంభాలను తొలగించాలని, బిల్డింగ్ నిర్మాణం కోసం వేసిన ఐరన్‌ను తొలగించి పరిశుభ్రంగా ఉండేటట్లు చూడాలని ఆదేశించారు. డ్రెయిన్లకు శ్లాబ్ వేసి మురుగు బయటకు రాకుండా చూడాలని పేర్కొన్నారు. పుట్‌పాత్‌లు ఆక్రమణలు లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. నగరంలో గోడలపై పోస్టర్స్ అతికించకుండా పోస్టర్ రహిత నగరంగా తీర్చిదిద్దాలని పేర్కొన్నారు. రోడ్లు, కాలువలు త్రవ్వినపుడు డిస్‌ప్లే బోర్డులు ఉంచాలని ఆదేశించారు. కాలనీలలో ప్రత్యేక డ్రైవ్ ద్వారా యుజిడి కనెక్షన్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

పర్యటనలో జోనల్ కమిషనర్ పి.నల్లనయ్య, ఇ.ఇ వెంకటి, ఏసిపి నాయుడు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు క్రిష్ణమూర్తి, బంగార్రాజు, ఎలక్ట్రికల్ ఏ.ఇ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## యువతను ఉపాధి సాధించే విధంగా సిద్ధం చేయాలి

**వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి.ఉమా మహేశ్వర రావు**



ఆంధ్రవిశ్వవిద్యాలయం : యువతను ఉపాధి సాధించే దిశగా సిద్ధం చేయాల్సిన అవసరం ఉందని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.ఉమా మహేశ్వర రావు అన్నారు. సోమవారం ఉదయం ' ద రైట్ స్టెప్ టు ద ఇండస్ట్రీ' శిక్షణ సంస్థను ఆయన ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశ్రమల అవసరాలు గుర్తించి వాటిని పరిష్కరించే దిశగా యువతను తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందన్నారు. యువతలో నైపుణ్యాలు వృద్ధి చేయడం ఎంతో అవసరమన్నారు. ఈ దిశగా యువతకు తర్ఫీదును అందించే స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాలు ఏర్పాటు చేయడం ఎంతో అవసరమన్నారు. పరిశ్రమలకు, విద్యార్థులకు మధ్య వారధిగా ఇటువంటి సంస్థలు పనిచేయాలన్నారు. విద్యార్థులను నైపుణ్యాలతో సుసంపన్నం చేయడం ద్వారా వారి భవిష్యత్తుకు మార్గం చూపాలని సూచించారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు సైతం నైపుణ్యాభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నాయన్నారు. కార్యక్రమంలో ఇనిస్టిట్యూట్ డైరెక్టర్ వి.శౌరి రెడ్డి, సాఫ్ట్‌స్కిల్స్ శిక్షకుడు చల్లా క్రిష్ణవీర్ అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

రోజుకి రూ. 25/- మాత్రమే Size 1x3
విజయభాను Minimum 7 days క్లాసిఫైడ్స్
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 2564353, 2569004



భీమునిపట్టణము భీమిలి జోనల్ ఆఫీసు ఏసిపిగా వున్న సి హెచ్.మధుసూదన రావు బదిలీ పై జోన్ 4 కి వెళ్లారు ఆయన స్థానము లో నిడదవోలు నుండి ఎన్.హరిబాబు సోమ వారం బాధ్యతలు చేపెట్టారు.

# మీ కోసం (ప్రజావాణికి) 257 దరఖాస్తులు



విశాఖపట్నం: కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన మీ కోసం (ప్రజావాణి) కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుండి ప్రజలు అధిక సంఖ్యలో వచ్చి తమ వినతులను అధికారులకు సమర్పించారు. సోమవారం మీ కోసం కార్యక్రమానికి 257 దరఖాస్తులు వచ్చాయి. జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్, జెసి-2 డా.సిరి, డిఆర్‌ఒ చంద్రశేఖరరెడ్డి, మీ కోసం కార్యక్రమంలో పాల్గొని పలు ప్రాంతాల నుండి వచ్చిన వారి నుండి స్వయంగా వినతులను స్వీకరించారు. గృహాలు, రేషన్‌కార్డులు, భూమి వివాదాలు, పింఛన్ల మంజూరు మరియు ఇతర సమస్యలకు సంబంధించిన విజ్ఞాపనలను సమర్పించారు. మీ కోసం కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబంధించిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.

**డయల్ యువర్ కలెక్టర్‌కు 14 ఫోన్‌కాల్స్**

డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమంలో భాగంగా ఫోన్ కాల్స్ ద్వారా బాధితులు తమ వినతులను విన్నవించుకున్నారు. జెసి-2 డా.సిరి ఫోన్‌కాల్స్ స్వీకరించి వారి సమస్యలను తెలుసుకున్నారు. సంబంధిత శాఖల అధికారులను వారి సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవల్సిందిగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# మంత్రుల పర్యటన విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న మున్సిపల్ వైస్ చైర్మన్

నర్సీపట్నం : ఈ నెల 19న నర్సీపట్నంలో పలు పనులకు సంబంధించి ప్రారంభోత్సవాలు చేసేందుకు ముగ్గురు మంత్రులు పర్యటించనున్నారని, ఆ కార్యక్రమాలను విజయవంతం చేయాలని మున్సిపాలిటీ టీడీపీ అధ్యక్షులు, మున్సిపల్ వైస్ చైర్మన్ చింతకాయల సన్యాసిపాత్రుడు అన్నారు. సోమవారం టీడీపీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సన్యాసిపాత్రుడు మాట్లాడుతూ నర్సీపట్నం ఏరియా ఆసుపత్రి ఎదురుగా నిర్మించిన స్కేటింగ్ రింక్‌ను ఈ నెల 19న ప్రారంభించేందుకు రాష్ట్ర క్రీడలశాఖా మంత్రి కొల్లు రవీంధ్ర, గనులశాఖ మంత్రి సుజయకృష్ణరంగారావులు రానున్నట్లు తెలిపారు. రుత్తల లత్సాపాత్రుడు పార్కులో రూ.30లక్షలు వెచ్చించి ఈ నిర్మాణాన్ని పూర్తి చేశారన్నారు. స్కేటింగ్ రింక్ ప్రారంభోత్సవంతో పాటు ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలో ఇండోర్ స్టేడియం నిర్మాణ పనులకు అదే రోజు శంకుస్థాపన చేయనున్న నేపథ్యంలో రాష్ట్ర రోడ్లు భవనాలశాఖా మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు ఏర్పాట్లు చేయిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాల్సిన అవసరం ఉందని ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో టీడీపీ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చంద్రబాబు పాలన సమరగీతం పాడాలి



పాదయాత్ర ప్రారంభిస్తున్న కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి



సమావేశంలో మాట్లాడుతున్న భాగ్యలక్ష్మి

కొయ్యూరు : అవినీతిమయమైన చంద్రబాబు పాలన సమర గీతం పాడి పేదల సుస్థిర పాలన అందించేందుకు శమరశంకం పూరించిన వైయస్.జగన్‌కు మద్దతుగా అతని బాటలో నడుస్తు ముందుకు సాగుదామని పాడేరు నియోజకవర్గ వైయస్సార్ సిపి సమన్వయకర్త కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి అన్నారు. సోమవారం మండలంలోని కాకరపాడు నుంచి కొయ్యూరు వరకు అన్న వస్తున్నాడు పాదయాత్రకు మద్దతుగా పాదయాత్ర నిర్వహించారు. వైయస్సార్ బిందాబాద్, జగన్ అన్న నాయకత్వం వర్ధిల్లాలంటూ వందల మంది కార్యకర్తల నడుమ పాదయాత్ర చేసిన ఆమె అనంతరం ఎంపిడిఒ కార్యాలయం ఎదుట ఆమె మాట్లాడుతూ బాబు వస్తే జాబ్ వస్తుంది, ఇంటికో ఉద్యోగం, నిరుద్యోగ భృతి, రైతు, డ్వాక్రా రుణాలమాఫీ అంటూ అమలు కాని హామీలతో గద్దెనెక్కిన చంద్రబాబు వాటిని పూర్తిగా విస్మరించారని అన్నారు. ఓటుకు నోటు కేసులో ఇరుక్కున్న చంద్రబాబు రాష్ట్ర చరిత్రకు మచ్చతెచ్చారన్నారు.

టిడిపి పాలనలో గిరిజనులకు ఒరిగింది ఏమి లేదన్నారు. పేదలకు, బడుగు, బలహీన వర్గాలకు న్యాయమైన పాలన అందాలంటే జగన్ అన్న సిఎం కావాలన్నారు. దీనికి కార్య కర్తలు, పార్టీ శ్రేణులు సమిష్టిగా పని చేయాలన్నారు. ఈ కార్య క్రమంలో పార్టీ నాయకులు వారా నూకరాజు, గాడి సత్య నారాయణ, లోకుల సోమగాంధి, సుమర్ల సూరిబాబు, పెంటమ్మ, జల్లి సుధాకర్, రామకృష్ణ, భీమరాజు పాల్గొన్నారు.

# పరవాడలో నీటి శుద్ధి కేంద్రానికి శంకుస్థాపన

## ముఖ్య అతిధిగా హాజరైన ఎమ్మెల్యే బండారు



పరవాడ: మండల కేంద్రమైన పరవాడ వినాయక ఆలయం సమీపం లో ఎన్టీపీసీ సీఎస్ఆర్ నిధులు రూ.11.64లక్షలు చేపట్టిన నీటి శుద్ధి కేంద్రం నిర్మాణానికి సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పెందుర్తి ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి హాజరై అతని చేతులు మీదుగా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు మాట్లాడుతూ ఎన్టీపీసీ సేవలను కొనియాడారు, ఈ కార్యక్రమంలో ఎన్టీపీసీ జీజీమం అరూప్ రతన్ మైతి, ఎన్టీపీసీ ఎజిఎమ్ శివప్రసాద్, పరవాడ జెడ్పీటీసీ పైల జగన్నాధరావు, పరవాడ ఎంపీపీ మాసవరపు అప్పల నాయుడు, పరవాడ సర్పంచ్ చుక్కా రాము నాయుడు, పరవాడ ఎంపీటీసీ సభ్యులు పైల శ్రీనువాసరావు, సిరపురపు అప్పల నాయుడు, మండల టీడీపీ ప్రెసిడెంట్ బొండా సన్నిదేముడు, పరవాడ మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి పైలరామచంద్రరావు, జన్మభూమి కమిటీ మెంబర్ రెడ్డి శ్రీనువాసరావు, పరవాడ డిటి శ్యామ్‌కుమార్, ఈ వార్డు హేమ్ సుందర్, వెలుగు ఎపిఎం రంగరావు, మండలంలోని ఎంపి టిసిలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.



సింహాచలం : సింహగిరి సింహాద్రినాధుని దర్శనానికి సోమవారంనాడు ప్రముఖులు విచ్చేశారు ఎంఎస్ బినీనా శర్మ ఐ

## అప్పన్నను దర్శించుకున్న ప్రముఖులు

పి ఎస్ జాయంట్ డైరెక్టర్ ఒడిశా ఇన్స్పెక్టర్ జనరల్ రుత్విక్ రుద్రా ఐపి ఎస్ జాయంట్ డిరెక్టర్ మరియు కె రామకృష్ణ ఎస్ ఐ సెంట్రల్ ఇంటలిజెన్స్ విశాఖపట్నం మొదలగు అధికారులు అప్పన్న ను దర్శించుకున్నారు. ముందుగా ఆలయ అదికారులు వీరికి స్వాగతం పలకగా అంతరాలయంలో అర్చకస్వాములు ప్రత్యేక పూజలు జరిపి అనంతరం కప్పస్తంబ ఆలింగనం అనంతరం బేడా మంటపంలో అర్చకస్వాములు అశీర్వచనం పలికి వారికి తీర్ధప్రసాదములు అందజేశారు.

## ధర్మపోరాట దీక్షకు మద్దతుగా 28వవార్డు మహిళలతో 'జలదీక్ష' కార్యక్రమం



విశాఖపట్నం: విభజన చట్టం మరియు విశాఖకు రైల్వేజోన్, కడపకు స్టీల్‌ప్లాంట్ అమలు చేసేంతవరకు కేంద్రంపై టీడీపీ పోరాటాలు ఆపే ప్రసక్తి లేదని విశాఖ అర్బన్‌జిల్లా అధికార ప్రతినిధి విల్లూరి చక్రవరి స్పష్టం చేశారు. సోమవారం రామకృష్ణ బీచ్‌రోడ్‌లో కాళీమాత గుడి ఎదురుగా వున్న సముద్రతీరంలో డ్వాక్రా మహిళా సంఘాలు నిర్వహించిన 'జలదీక్ష' కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఆయన పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రత్యేక హోదా, విశాఖకు రైల్వేజోన్ మరియు విభజన చట్టం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ 'జలదీక్ష' కార్యక్రమం ఆయన చేతుల మీదుగా చేపట్టారు. 2019 సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలే సరియైన గుణపాఠం చెప్తారని అన్నారు. కష్టకాలంలో కూడా ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పనులు నిరాటంకంగా నిర్వహిస్తున్న సిఎం చంద్రబాబు నాయుడు ఆశయానికి ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డా.ఎంవివిఎసఎ.మూర్తి, విల్లూరి తిరుమలదేవి, సనపల లక్ష్మి, బర్రి సత్య, మాధవి, ఫాతిమా, గౌరమ్మ, పూడి చంద్రమ్మ తదితర మహిళా కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికుల మహాగర్జన పోస్టర్ విడుదల



సింహాచలం : 72 వ వార్డు కాపుదిబ్బ జీవీఎంసీ ఆఫీస్ లో పారిశుధ్య కార్మికుల పర్మినెంట్ మరియు ఆరోగ్యభద్రత కోరుతూ సమగ్ర చట్టం సాధించుట కై సి ఐ టి యూ ఆధ్వర్యంలో 19 వ తేదీన రైల్వే న్యూకాలనీ నుండి మహిళా కళాశాల వరకు పారిశుద్య కార్మికుల మహాగర్జన వైజాగ్ డిక్లరేషన్ మహా ప్రదర్శన బహిరంగ సభ నిర్వహించనున్న నేపథ్యంలో దానికి సంబంధించిన గోడ పోస్టర్ ను గోపాలపట్నం జోన్ సిఐటియూ నాయడు ముద్దాడ వర ప్రసాద్ జీవీఎంసీ కె ఎస్ బాలు ఎన్ వి ఎస్ నారాయణ ఎం.వరహాలరావు కె.సంతోషి, కె.హరి ఎన్ రామ్మోహన్ ఇతర సిటు నాయకులు జీవీఎంసీ సిబ్బంది ఈ పోస్టర్ విడుదల చేసి 19 వ తేదీన జరగనున్న మహాగర్జనకు అందరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



**చినవాల్తేరులో వెలసిన శ్రీ కనకమహాలక్ష్మి దుర్గా అమ్మవారి వార్షిక జాతర మహోత్సవాలు ఘనంగా నిర్వహించనున్నట్లు ఈవో బండారు ప్రసాద్, ఛైర్మన్ చెల్లుబోయిన గణ రమేష్ తెలిపారు. ఆలయ ఆవరణలో సోమవారం ఉదయం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో పండుగకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. ఈ నెల 21న తొలేళ్లు, 22న అణుపు(ప్రధాన పండుగ) 9రోజుల పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలు వుంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు పద్మ, మురళీ, నాగు తదితరులు పాల్గొన్నారు.**

**జనవరి 31న క్షుద్ర పూజలు జరిగాయని ఆరోపణలు అవాస్తవమని ఈఓ తెలిపారు. దేవాలయశాఖ అసిస్టెంట్ కమిషనర్, డిప్యూటీ కమిషనర్ ఇలాంటి క్షుద్రపూజలులాంటి వదంతులు భక్తులు నమ్మవద్దని తెలిపారు.**

# డయల్ యువర్ కమిషనర్‌కు 11 ఫిర్యాదులు



విశాఖపట్నం : జి.వి.యం.సి ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్ (నెంబరు 1800-4250-0009) కార్యక్రమానికి 11 ఫిర్యాదులు అందాయి. వ్యయపరిశీలకులు వై.మంగపతిరావు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమానికి హాజరై పలువురి నుండి వచ్చిన ఫోన్ కాల్స్‌కు సమాధానం చెప్పారు.

ఇందులో ఒకటవ జోన్‌కు సంబంధించి రెండు , రెండవ జోన్‌కు సంబంధించి రెండు, మూడవ జోన్‌కు సంబంధించి ఒకటి, నాలుగవ జోన్‌కు సంబం ధించి రెండు, ఐదవ జోన్‌కు సంబంధించి రెండు, ఆరవజోన్‌కు సంబంధించి ఒకటి, ఎ.ఇ (ఐ.టి) విభాగంకు సంబంధించి ఒకటి ఫిర్యాదులు అందాయి. సంబంధిత అధికారులు ఫిర్యాదులను స్వయంగా పరిశీలించి మూడురోజులులోగా నివేదిక సమర్పించాలని కోరారు.

# జగన్‌కు పాదయాత్రకు సంఘీభావంగా పాదయాత్రలు ప్రారంభం



నాతవరం : వైసిపి అధినేత వైయస్.జగన్మోహనరెడ్డి చేస్తున్న ప్రజా సంకల్పపాద యాత్ర 2వేల కిలో మీటర్లు పూర్తి చేసుకున్న నేపథ్యంలో నర్సీపట్నం వైసిపి నియోజకవర్గ కోఆర్డినేటర్ పెట్ల ఉమాశంకరగణేష్ ఆధ్వర్యంలో నాతవరం మండలం సంఘీభావ పాదయాత్ర ప్రారంభించారు. నాతవరం నుంచి భారీ స్థాయిలో పాదయాత్ర చెర్లోపాలెం వరకు సాగింది.

ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో జగన్ ముఖ్యమంత్రి అవడం ఖాయమన్నారు.

ఆయన గెలుపు కోసం రాష్ట్ర ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనతో ప్రజలు విసుగి పోయారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు అంకంరెడ్డి జమీలు, మండల పార్టీ అధ్యక్షులు శెట్టి నూకరాజు, నాయకులు పైల పోతురాజు, పార్టీ నాయకులు, పాల్గొన్నారు.

EDUCATION
One Sitting (for Discontinued only)
PASS GUARANTEE GUIDANCE
BA/B.Com/B.Sc/MA/M.Com/M.Sc., Diploma/B.Tech/M.Tech/10 th/Inter/BBM/MBA/MCA
98487 21118
98487 31118

**మహారాజశ్రీ బొబ్బిలి సీనియర్ సివిల్ జడ్జి కోర్టు వారి దివ్య సముఖమునకు**

**OS 94/2017**

**Between:**
కర్రి శ్రీనివాసరావు ...వాది
**And**
తమటాన ఉగాదినాయుడు ...ప్రతివాది
**To**
తమటాన ఉగాదినాయుడు
S/o. లేటు సత్యం, డోరు నెం.3-43,
J. రంగరాయపురం గ్రామం,
భీమవరం పోస్టు
బొబ్బిలి మండలం,
విజయనగరం జిల్లా.

**నోటీసు**

పై నెంబరు దావను దావా బాకీ మొత్తము రాబట్టే నిమిత్తం ఇందలి వాదిగారు పై కోర్టులో దావాను దాఖలు చేసియున్నారు. సదరు దావా సమనులను కోర్టు ద్వారా, పోస్టు ద్వారా అనేకసార్లు పంపించియున్నాము. సదరు నోటీసును తీసుకోకుండా ఉండియున్నారు. సదరు దావా పై కోర్టులో **తే 05-06-2018దినకు** వాయిదా అయి యున్నది. పై **తే 05-06-2018న** మీరు స్వయంగా గాని, వకీలుగారి ద్వారా గాని పై కోర్టులో హాజరుకావలెను. లేనిపక్షమున మీ పై సదరు దావాను పరోక్షంగా తీర్మానించబడును. ఇందుమూలముగా పేపరు ప్రకటన ద్వారా తెలియపర్చడమైనది.

**Hg:- 05-06-18**

By order

**J.Srinivasa Rao**
**Advocate,**
**Bobbili**

**IN THE HONOURABLE COURT OF THE 1ST ADDITIONAL SENIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM.**

**O.S.304/2017**

**Between:**
**Gandi Mohan ...Plaintiff**
**And**
**Kanchipati Suryanarayana ...Defendant**
**To,**
**Kanchipati Suryanarayana,**
**S/o Late Chellayya,**
**D.No.6-5-7,**
**Padmanabanagar,**
**R.R.V.Puram,**
**Visakhapatnam-530029.**

Please take notice that the above named plaintiff has instituted the above suit bearing number O.S.304/2017 against you for recovery of money, Costs and other relief's. You are hereby summoned to appear in the above court in person or through a pleader duly instructed, and the matter stands posted to **07-06-2018 at 10.30 AM** for your appearance, in default of your appearance on that day the matter will be heard and determined in your absence basing on the material available in the court.

**R.D.V.PRASADA RAO**
**Advocate**
**Visakhapatnam.**

# ఆసెట్, ఆఈట్ ప్రవేశ పరీక్షలు ప్రారంభం

## పరీక్ష కేంద్రాలను పరిశీలించిన వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు



విశాఖపట్నం: ఆంధ్రవిశ్వవిద్యాలయం క్యాంపస్, అనుబంధ కళాశాల్లో పీజీ కోర్సుల్లో, ఏయూ ఇంజనీరింగ్, మహిళా ఇంజనీరింగ్ కళాశాలల్లో సమీకృత ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే ఆసెట్, ఆఈట్ పరీక్షలు సోమవారం ఉదయం ప్రారంభమయ్యాయి. నగరంలో ఏర్పాటు చేసిన పలు పరీక్ష కేంద్రాలను వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు పరిశీరలించారు. పరీక్షల నిర్వహణ, విద్యార్థులకు చేసిన ఏర్పాట్లు ప్రత్యక్షంగా గమనించారు. తొలిరోజు పరీక్షలకు 88.8 శాతం మంది హాజరైనట్లు ప్రవేశాల సంచాలకులు ఆచార్య కె.రాజేంద్ర ప్రసాద్ తెలిపారు. ఫలితాలను ఈ నెల 23వ తేదీలోగా విడుదల చేస్తామన్నారు. ఆసెట్ ప్రవేశ పరీక్షలకు 19219, ఆఈట్‌కు 4183, ప్రవేశ పరీక్ష అవసరం లేని కోర్సులకు 374 దరఖాస్తులు వచ్చాయి. శ్రీకాకుళం, విజయ నగరం, విశాఖ పట్నం, కాకినాడ, రామమండ్రి, ఏలూరు, విజయవాడ, గుంటూరుల్లో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. విశాఖ పట్నంలో ఆరు పరీక్ష కేంద్రాలు, ఇతర జిల్లాలలో ఒక్కో పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేసారు. పరీక్షల విధానాన్ని సంచాలకులు ఆచార్య కె.రాజేంద్ర ప్రసాద్, ఆచార్య డి.అప్పల నాయుడు, డాక్టర్ సి.వి నాయుడు, ఆచార్య ఆర్. స్వామి దాస్‌లు పర్యవేక్షించారు.

# అంబేద్కర్‌కు ఘన నివాళి

యానాం : మెట్టకూరులోని ఆదిఆంధ్రపేటలో భారతరాజ్యంగ నిర్మాంత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుచేసి ఆదివారానికి 25 సంవత్సరాలు పూర్తిఅయిన సందర్భంగా గ్రామపెద్దలు, యువజన మహిళా సంఘ సభ్యులు విగ్రహానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు.

గ్రామపెద్ద కోరుకొండ బాలకృష్ణ జెండా ఎగురవేశారు. గ్రామపెద్దలు ఐ పాపారావు, కె. మాణిక్యాలరావు, ఇ రామకృష్ణ, డి. సూర్యనారాయణ, ఎస్సీఎస్టీ ఉద్యోగుల సంఘం ప్రతినిధి పి. సత్యనారాయాణ, ప్రియదర్శిని మహిళామండలి సంఘ సభ్యులు, మెట్టకూరు ఎస్సీ ఫీల్డ్‌లేబర్ కోపరేటివ్ సొసైటీ సభ్యులు, యువజన సంఘ సభ్యులు పాల్గొన్నారు. అంబేద్కర్ జయంతి విగ్రహ ఆవిష్కరణ వేడుకలు ఈ నెల 19వ తేదీన నిర్వహించ నున్నట్లు కన్వీనర్ పి. సత్యనారాయణ తెలిపారు. అందులో భాగంగా ఈ నెల 15 నుంచి 18 వరకు గ్రామంలో వివిధ స్థాయిలో విద్యార్థులు అంబేద్కర్‌పై డ్రాయింగ్, వాకృత్వ వాస్యరచన, యువతకు క్రికెట్, వాలీబాల్, మహళలకు టగ్‌ఆఫ్ వార్, మ్యూజికల్ చైర్ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి క్రిష్ణారావు ముఖ్యఅతిథిగా హాజరవుతారన్నారు.

### జూన్ 19వ తేదిన

# శ్రీ శ్రీ శ్రీ కుంచమాంబ అమ్మవారి పండుగ



మాధవధార: మాధవధారలో కొలువై ఉన్న శ్రీ శ్రీ శ్రీ కుంచమాంబ అమ్మవారి పండుగ వచ్చే నెల 19వ తేదిన నిర్వహించనున్నట్లు శ్రీ మాధవ యువజన సమాజం అధ్యక్ష, కార్యదర్శి భగవతి శ్రీరామమూర్తి, సనపల అప్పలస్వామి తెలిపారు. ఈ సందర్భంగా మాధవ యువజన సమజంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ చుట్టు ప్రక్కల ప్రాంతలైన తేన్నెటినగర్, మురళీనగర్, కళింగనగర్, మాధవనగర్ తదితర ప్రాంతాల నుండి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొంటారని అన్నారు. ఈ సందర్భంగా 14వ తేదిన అమ్మవారి పండుగచాటింపు, 15వ తేదిన అమ్మవారి సంత, 16వ తేదిన సత్తేమ్మ తల్లికి, 17వ తేదిన మరిడమ్మ తల్లికి, 18న అమ్మవారి తోలెళ్ళు 19వ తేదిన కుంచమాంబ అమ్మవారి ప్రదాన పండుగ, 26వ తేదిన కుంచమాంబ అమ్మవారి మారువారం, 28వ తేదిన కనకమహలక్ష్మి అమ్మవారి పండుగ జూలై 1వ తేదిన కొత్త మహలక్ష్మి అమ్మవారి పండుగులను నిర్వహించ నున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాధవ ధార గ్రామ ప్రజలు సనపల రామ్‌గోపాల్‌రావు, పప్పల రామచంద్రరావు, సనపల వెంకటరావు, సనపల కరుణ, కంచరాన సూర్యనారాయణ, సనపల ఉమాపతి ,నంబాళ్ళ అశోక్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

# నాలుగేళ్ల అభివృద్ధిని వివరించాలి

గొలుగొండ : మండలంలో సోమవారం కొత్త జోగుంపేట గ్రామంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అడిగర్ల అప్పలనాయుడు అధ్యక్షతన తెలుగుదేశం పార్టీ మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ అప్పలనాయుడు మాట్లాడుతూ పార్టీ అధికారం చేపట్టి నాలుగేళ్ల కాలంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలన్నారు.

ఈ నెల 27న విజయవాడలో జరిగే మహానాడు కార్యక్రమానికి గ్రామ ముఖ్య నాయకులు హాజరు కావలన్నారు. అదే విధంగా ఈ నెల 24న విశాఖపట్నంలో జరిగే ధర్మదీక్షా కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అందరూ హాజరు కావాలన్నారు. ఈ సమావేశంలో జెడ్‌పిటిసి చిటికెల తారకవేణుగోపాల్,ఎంపిపి సుర్ల లక్ష్మీనారాయణ, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు సుర్ల బాబ్జి, మండల తెలుగు యువత అధ్యక్షుడు బెల్లపు కొండలరావు, పార్టీ సీనియర్ నాయకులు చిటికెల సాంబమూర్తి, కొల్లు రాంబాబు, చీడిగుమ్మల పిఎసిఎస్ అధ్యక్షులు భీమిరెడ్డి సత్యనారాయణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొల్లు సత్యనారాయణ, ఎస్సీసెల్ అధ్యక్షులు బర్రా రాజుబాబు, పలువురు సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

# రైతులకు అందుబాటులో టార్పాలిన్లు

రోలుగుంట : మండలంలోని రైతులకు టార్పాలిన్లు పంపిణీ చేయడానికి సిద్దంగా ఉన్నాయని ఏఒ పి.విజేత తెలిపారు. సోమవారం ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడారు. మండలానికి మొత్తం 150 టార్పలిన్లు వచ్చాయన్నారు. వాటికి ఎటువంటి రాయితీ ఉండదని చెప్పారు. అలాగే పచ్చిరొట్ట ఎరువులు, జనుము, జీలుగు 16 క్వింటాళ్లు వచ్చాయని ఒకటి రెండు రోజుల్లో పంపిణీ ప్రారంభిస్తామన్నారు.

# వంచనపై గర్జన

పెద్దాపురం : చంద్రబాబు రాష్ట్ర ప్రజలకు చేసిన మోసం, వంచనపై వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర స్థాయిలో ప్రారంభించనున్న వంచన పై గర్జన యాత్ర నేపద్యంలో పెద్దాపురం నియోజకవర్గంలో పాదయాత్ర చేస్తున్నట్లు నియోజకవర్గ కోఆర్డినేటర్ తోట సుబ్బారావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ గత 4 సంవత్సరాలలో చంద్రబాబు పాలనలో ప్రజలు పడిన పాట్లు తెలుసుకొని భరోసా కల్పించాలని పాదయాత్ర ప్రారంభించినట్లు తెలిపారు. ప్రజా సంకల్పయాత్రలో 2 వేల కిలోమీటర్లు పూర్తిఅయిన సందర్భంగాను రానున్న ఎన్నికలలో వైఎస్ఆర్ సిపి ని గెలిపించి రాజన్న రాజ్యం రావడానికి సహకరించాలన్నారు. ఈ సమావేశంలో కో ఆర్డినేటర్ తోట సుబ్బారావునాయుడు, శ్రీనివాస్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి కె. వెంకటరమణ, టి. నూకరాజు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అత్యాచారాలకు నిరసనగా ర్యాలీ

భీమునిపట్నం: మాతృదినోత్సవం సందర్భంగా మహిళలు, చిన్నారులపై జరుగుతున్న అత్యాచారాలకు నిరసనగా బజూరియా షటిల్ అసోసియేషన్ క్రీడాకారులు స్థానిక తగరపువలసలో ర్యాలీ నిర్వహించారు. క్రీడాకారులు మహిళలు, చిన్నారులను రక్షించాలనీ ప్లకార్డులు పట్టుకుని నినాదాలు చేసారు. తగరపువలస జంక్షన్ మీదుగా బైపాస్ రోడ్డు వరకూ ర్యాలీ నిర్వహించారు.ఇంకా ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు కె.ఎస్. ఎం సుధాకర్,మీసాల గిరిధర్, ఈశ్వర్రావు, మాజీ కౌన్సిలర్ కోసూరి రాంబాబు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఉచిత మజ్జిగ పంపిణీ




అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరంలో వేసవికాలం ఎండలు తీవ్రత ఎక్కువగా ఉండటంవల్ల రత్నగిరికి వచ్చే భక్తులను దృష్టిలో ఉంచుకుని గ్రామ పంచాయతీ వారి ఆద్వర్యంలో పాత బస్ స్టాండ్ వద్ద ఉచిత మజ్జిగ పంపిణీ,చలివేంద్రంను ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి రాజాల.గంగాభవాని, పంచాయతీ సెక్రటరీ బి.శ్రీనివాస్ , మండల వైస్ ప్రెసిడెంట్ బొమ్మిడి.సత్తిబాబు, టిడిపి టౌన్ అధ్యక్షుడు వీర్ల.సూరిబాబు, న్యాయవాది రాజాల.చిట్టిబాబు, మడ్డు.వీరబాబు, నరహవశెట్టి.సూర్య ప్రకాష్, పలివెల.సతీష్, బండారు.సురేష్, రవి మాష్టారు, బండారు.ముత్యాలరావు మాష్టారు తదితరులు పాల్గొన్నారు.

## జవాన్ పని వెంటనే పూర్తి చేసి పంపించాలి

## ఏఒ ప్రకాశరావు అధికారులకు ఆదేశం

నర్సీపట్నం : దేశ సరిహద్దులలో మాత అభూమి సేవలో పనిచేస్తున్న జవాన్ పని వెంటనే పూర్తిచేసి పంపించాలని, వారిని గౌరవించినట్లు అవుతుందని ఆర్డీవో కార్యాలయ పరిపాలన అధికారి ప్రకాశరావు అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన మీకోసం కార్యక్రమంలో ప్రజల నుండి దరఖాస్తులు ఫిర్యాదులు స్వీకరించారు. ఎస్. రాయవరం గ్రామానికి చెందిన పితన లోవరాజు దేశ సరిహద్దుల్లో కాశ్మీర్‌లో జమ్ము వద్ద సైన్యంలో జవాన్ గా పనిచేస్తున్నాడు. తన స్వగ్రామంలో జిరాయితీ కొబ్బరితోటలో తన తండ్రి కొనుగోలు చేసిన ఆ ఐదు సెంట్ల స్థలంలో ఇల్లు కట్టుకోవడానికి అవసరమైన దృవపత్రాలను మంజూరు చేయాల్సిందిగా దరఖాస్తు చేసుకున్నారు. తను సెలవుపై వచ్చానని తెలియజేయగా వెంటనే స్పందించిన పరిపాలన అధికారి డివిజనల్ సర్వేయరు ఎంఆర్‌వి.బాబు, డిప్యూటీ తహసీల్దార్ తిరుమల బాబులను పిలిచి జవాను పనిని వెంటనే పూర్తి చేయాలన్నారు. అవసరమైన పత్రాలను తక్షణం పరిశీలించి ఏమైనా లోటుపాట్లు ఉంటే సరిదిద్ది అతనికి ధ్రువపత్రాలను మంజూరు చేయాలన్నారు. శారదానగర్లో రోడ్డు ప్రక్కన గల ట్రాన్స్‌ఫార్మర్లు మార్పు చేస్తూ జనావాసాల మధ్య స్థాపిస్తున్నారు అని దాని మూలంగా తమకు ఇబ్బంది కలుగుతుందని తెలియజేస్తూ అక్కడి ప్రజలు సదరు ట్రాన్స్‌పార్మర్లు తమ ఇళ్ల వద్దకు తరలించవద్దని విన్నవించుకున్నారు. దీనిపై స్పందించిన ఏవో దరఖాస్తును జిల్లా కలెక్టర్‌కు పంపిస్తామని తెలిపారు. నక్కపల్లి మండలం గ్రామానికి చెందిన తామర అప్పారావు రెండెకరాల 17 సెంట్ల భూమిని నారాయణ అనే వ్యక్తికి కౌలుకు ఇచ్చారు. అన్యాయంగా తనచేత వేలిముద్రలు వేయించుకుని రికార్డులలో ఆదినారాయణ పేరున మార్పించు కున్నారని అప్పారావు తెలియజేస్తూ తనకు న్యాయం చేయాల్సిందిగా గతంలో దరఖాస్తు చేసుకున్నారు. ఈ క్రమంలో అప్పారావు మరణించగా అతని కుమార్తె తన తండ్రి భూమికి న్యాయం చేయాల్సిందిగా కోరుతూ దరఖాస్తు చేసుకున్నారు. ఇంకా కుటుంబ తగాదాలు భూమి తగాదాలు మొదలైన వాటిపై కొంతమంది ఫిర్యాదులు చేశారు.

# మండల ధార్మిక సమావేశం

కొయ్యూరు : మండల ధార్మిక సమావేశం రాజేంద్రపాలెం అల్లూరి కళామందిరం వద్ద జరిగిందని మండల కన్వీనర్ బండారు సోమరాజు ఒక ప్రకటనలో తెలిపారు. సమరస సేవాసమితి ఆధ్వర్యంలో గ్రామ కమిటీలు, పంచాయతీ కమిటీలు 220 మంది సభ్యులు ఈ సమావేశంలో హిందువుల ఐక్యత దేశానికి శ్రీరామరక్ష అని సోమరాజు తన ఉపన్యాసంలో తెలిపారు. హిందు దేవాలయాలు పరిరక్షించుకోవాలని మండలంలో హిందూ దేవాలయాలలో నిత్యం దీపారాధన, భజన చేపట్టాలని ఆయన సభ్యులకు కోరారు. అలాగే దేవాలయాలు కావలసిన వారు తనని సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కన్వీనర్ సమిరెడ్డి దారకొండ, సహాయ కన్వీనర్ లోతా శివయ్య, డివిజన్ సభ్యురాలు పనసల ఇంద్రాదేవి, ధర్మ ప్రచారకులు సెగ్గె సన్యాసిరావు, రమాదేవితో పాటు సభ్యులు పాల్గొన్నారు.

# సత్యదేవుని కళ్యాణోత్సవాలు

## విజయవంతంపై దేవస్థానం పిఆర్వోకి ఘన సత్కారము



అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్య నారాయణ స్వామివారి కళ్యాణ మహోత్సవాలు గత నెల 25 నుండి ఈనెల1వ తేదీ వరకు జరిగిన కళ్యాణోత్సవాలు సత్యదేవుని ఆవిర్బా వము నుండి ఇప్పటి వరకు మునుపెన్నడూ లేని విధంగా ఈ సంవత్సరం అత్యంత వైభవంగా, కనులు మిరుమిట్లు గొలిపే రీతిలో భారీ సెట్టింగ్ నడుమ కళ్యాణ వేదిక వివిధ సుగంధ పుష్పలరంకరణ నడుమ శ్రీ సత్యదేవుడు, అనంతలక్ష్మీ అమ్మవార్ల కళ్యాణం చేయించడం, అదేవిధంగా శ్రీ పుష్పయోగ వేదిక తయారీలో ప్రత్యేకమైన వ్యక్తిగత శ్రద్ద తీసుకొని మునుపెన్నడు జరగని విధంగా ఈ సంవత్సరం శ్రీ పుష్పయాగంపై ప్రత్యేకమైన వ్యక్తిగత శ్రద్ద తీసుకొన్న పిఆర్వో తులా.రాముడుకు భక్తుల నుంచి ప్రశంసలు అందుకోవడంతో దేవ స్థానం ఈవో ఎమ్.జితేంద్ర,చైర్మెన్ ఐవి.రోహిత్, ఎసి ఈరంకి.జగన్నధరావు, పాలకమండలి సభ్యులు యడ్ల.బేతాళుడు, మట్టే.సత్యప్రసాద్, కొత్త.కొండబాబు, సింగిల్ దేవి.సత్తిరాజు తదితరులు పిఆర్వో తులా.రాముడును దుశ్శా లువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించి ప్రశంసలతో ముంచెత్తారు.

# నిందితులను కఠినంగా శిక్షించాలి

యానాం : ప్రకాశం జిల్లా కడకదురుకు చెందిన జాతీయ కబాడీ క్రీడాకారుడు అభ్యుదయ వాది టంగుటూరు నరేష్‌ను ధారుణంగా హత్యచేసిన నిందితులను గుర్తించి కఠినంగా శిక్షించాలని యానాం నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు పావులూరి డేవిడ్ రాజు, ఉపాద్యక్షులు లంకా నాగేశ్వరరావు, కార్యదర్శి పి. సత్యనారాయణ, కోశాధికారి లంకా శ్రీనివాసు, కె. వీరబాబులు డిమాండ్‌చేశారు. రాష్ట్ర నాయి బ్రాహ్మణ సేవా సంఘం పిలుపుమేరకు యానాంలోని బార్‌బర్ షాపులను బంద్‌చేశారు. నరేష్ భార్యకు ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని, వారి కుటుంబానికి రూ. 25 లక్షల ఆర్థిక సహాయం అందించాలని, పిల్లల చదువులకు ప్రభుత్వం సహకరించాలని, ఇళ్ళ స్థలం ఇవ్వాలని సంఘం ఇస్తున్న డిమాండ్లకు ఆ సంఘం పూర్తి మద్ధతు తెలిపిందన్నారు. సంఘం పిలుపుమేరకు దుకాణాలు మూసివేసిన సంఘ సభ్యులకు, కార్యవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు.

# దుర్గాప్రసాద్ మరణం పార్టీకి తీరని లోటు : పంచకర్ల



మాధవధార : తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మురళీనగర్ స్కేటింగ్ పార్కు అధ్యక్షులు దుర్గాప్రసాద్ మరణం తెలుగుదేశం పార్టీకే తీరని లోటని యలమంచిలి ఎమ్మేల్యే పంచకర్ల రమేష్‌బాబు అన్నారు. కొంత కాలంగా అనారోగ్యంతో బాదపడుతున్న దుర్గాప్రసాద్ సోమవారం మురళీనగర్‌లో గల ఆయన స్వగృహంలో మరణించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు పశ్చిమ నియోజక వర్గం ఎమ్మేల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ మాట్లాడుతూ . తెలుగుదేశం పార్టీ అభివృద్దికి, స్కేటింగ్ పార్కు అభివృద్దికి ఆయన ఎంతో కృషి చేసారని అన్నారు. అనంతరం సోమవారం మధ్యాహ్నం 39వ వార్డు మాధవ ధారలో ఉన్న స్మాసాన వాటికలో ఆయనకు అంత్యక్రియలు నిర్వహించారు. ఉత్తర నియోజక వర్గం ఎమ్మేల్యే పి.విష్ణుకుమార్‌రాజు, అనిత, తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి సనపల పాండురంగారావు, తెలుగుదేశం పార్టీ నగర ఉపాధ్యాక్షులు సనపల వరప్రసాద్, మాజి కార్పొరేటర్‌లు సనపల సీతారామాంజనేయులు, లేళ్ల కోటేశ్వరరావు, అళ్ళ శ్రీనివాసరావు, కె.కన్నా రావు, సోడే వెంకటపట్టాభి, పైలా ముత్యాల నాయుడు, టిడిపి నాయకులు హర్షవర్ధన్, పోతినరెడ్డి, డి.రామారావు తదితరులు శ్రద్ధాంజలి ఘటించారు.

# సమన్వయంతో పని చేసి అధికారం చేపడతాం

## మాజీ ఎమ్మెల్యే కన్నబాబు

యలమంచిలి రూరల్ : వైయస్సార్ సిపి నాయకులంతా సమన్వయంతో పని చేసి అధికారం సాధించువచ్చునని వైసిపి యలమంచిలి నియోజకవర్గ సమన్వయకర్త యువి.రమణమూర్తి(కన్నబాబు) అన్నారు. వైయస్.జగన్ చేపట్టిన పాదయాత్ర 2వేల కిలో మీటర్లు పూర్తయిన సందర్భంగా యలమంచిలి మండలం ఏటికొప్పాక గ్రామంలో సోమవారం పాదయాత్ర చేపట్టారు. ఈ పాదయాత్రలో ముందుగా కన్నబాబురాజు తనయుడు డిసిసిబి చైర్మన్ సుకుమార్‌వర్మతో కలిసి బండిమాంబ అమ్మవారిని దర్శించుకొని తర్వాత వైయస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా కన్నబాబు మాట్లాడుతూ 2019లో జగన్ ముఖ్యమంత్రి కావడం తధ్యమన్నారు. వైసిపి కార్యకర్తలు, నాయకులు అందరూ సమన్వయంతో పార్టీ విజయానికి కృషి చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ డివి.సూర్యనారాయణరాజు, సుగర్ ఫ్యాక్టరీ డైరెక్టర్ రాజుబాబు, యలమంచిలి మాజీ ఎంపిపి ఎర్రయ్యదొర, మాజీ మార్కెటింగ్ చైర్మన్ నాగేశ్వరరావు, వైసిపి నాయకులు శ్రీను, నర్సింగరావు, పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్‌లో ప్రవేశానికి 15 వరకు గడువు

రావికమతం : మరుపాక మోడల్ స్కూల్‌లో ఇంటర్ ప్రధమ సంవత్సరం ప్రవేశానికి ఈ నెల 15 ఆఖరు తేదీ కావున విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ఆ స్కూల్ ప్రిన్సిపాల్ కృష్ణవేణి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎంపిసి, బైపిసి, ఎంఈసి, సిఇసిలో గ్రూపునకు 20 సీట్లు చొప్పున మొత్తం 80 సీట్లు భర్తీ చేస్తామన్నారు. ఈ నెల 25న ఎంట్రన్స్ నిర్వహిస్తామన్నారు.

## మత్స్యకారులకు ఇచ్చిన హామీలను

# అమలు చేయడంలో టీడీపీ విఫలం !

- 16న కలెక్టరేట్ ఎదుట ధర్నా! !
- జగన్ ప్రజాసంక్ప యాత్రకు సంఘీభావంగా నిర్వహణ!
- చంద్రబాబు వారిని అవమాన పరిచారు
- సంఘీబావ యాత్రలో విజయసాయి రెడ్డి





విశాఖపట్నం : జగన్ చేపట్టిన ప్రజాసంక్ప యాత్ర రెండు వేల కిలోమేటర్లు పూర్తిచేసుకున్న సంధర్భంగా సంఘీభావంగా ఈ నెల 16న రాష్ట్రంలోని అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాల ఎదుట ధర్నా నిర్వహించనున్నట్లు వైసీపీ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి తెలిపారు. జగన్ పాదయాత్రకు సంఘీభావంగా విశాఖ దక్షిణ నియోజకవర్గ పరిధిలో రెండవ విడత పాదయాత్రను మంగళవారం నుంచి ఆరంభించారు. నియోజవర్గ పరిధిలోని సెయింట్ ఆంథోని పాఠశాల కూడలిలో గల జ్యోతిరావు పూలే విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించి, యాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా విజయసాయిరెడ్డి మాట్లాడుతూ స్థానిక శాసనసభ్యులు వైఫల్యాల ను ప్రజల్లోకి తీసుకెళ్లి, స్థానికంగా ఉన్న సమస్యల తెలుసుకొని వాటిని జగన్ దృష్టికి తీసుకెళ్లి తాము అధికారంలోకి వచ్చిన తరువాత వాటి పరిష్కారానికి కృషిచేయడమే సంఘీభావ యాత్ర ముఖ్య ఉద్దేశ్యమన్నారు.

విశాఖ దక్షిణ నియోజకవర్గ పరిధిలో మత్స్యకార సామాజికి వర్గానికి చెందిన వారు అధికంగా ఉన్నారన్నారు. మత్స్యకారుల సమస్యల ను పరిష్కరించాల ని కోరుతూ ఆ వర్గానికి చెందిన నాయకులు జనవరిలో విశాఖకు విచ్చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి మెమోరాండం ఇచ్చేందుకు వెళ్లినప్పుడు ఆయన ఆడిన మాటలు మత్స్యకారుల పట్ల చంద్రబాబుకు గల వైఖరికి నిదర్శనమన్నారు. మత్స్యకారులను తో మస్తానని, టీడీపీ ప్రభుత్వంలో ధర్నాలు చేస్తారా అంటూ దుర్భాషలాడి వారిని అవమానించారన్నారు. మత్స్యకారుల సంక్షేమానికి అనేక హామీలు ఇచ్చారన్నారు. వాటిలో భాగంగా కొత్తరోడ్డులో ఉన్న డంపింగ్ యార్డును తొలగించి, ఆ ప్రదేశంలో పేదల కు ఇళ్లు కట్టించి ఇస్తామని హామి ఇచ్చారన్నారు. వేట నిషేధిత సమయంలో రెండు నెలల పాటు మత్స్యకారులకు నెల కి ఒక్కో కుటుంబానికి 30 కేజీలు ఇవ్వాలని, అదేవిధంగా నెల సరి నాలుగు వేల రూపాయలు భృతి ఇవ్వాల్సి ఉండగా వాటిని సంక్రమంగా అమలు చేయడం లేదని ఆరోపించారు. అదేవిధంగా ప్రతి నెల 75 రూపాయల చొప్పున పది నెలలు పాటు పొదుపు చేసుకుంటే, దానికి సమాన మొత్తాన్ని ప్రభుత్వం భృతిని అందించాల్సిన నిబంధనలు ఉన్నా దానిని అమలు చేయట్లేదన్నారు. ఇచ్చిన ఒక్క హామీలు నెరవేర్చకుండా స్థానిక ఎమ్మెల్యే గణేష్‌కుమార్ కళ్ళ బొల్లి కబుర్లు చెపుతున్నారన్నారు. జిల్లాలోని మంత్రల తో ఎమ్మెల్యే గణేష్‌కుమార్ కుమ్మక్కై భూకబ్జాల కు పాల్పుదూతూ ధనార్జనే ధ్యేయంగా పనిచేస్తూ, నియోజకవర్గ అభివృద్ధిని విస్మరించారని ఆరోపించారు. వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త కోలా గురువులు సహకారంతో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల ను జగన్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషిచేస్తామన్నారు. తాము అధికారంలోకి వచ్చిన తరువాత నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామని విజయసాయిరెడ్డి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.





**సంఘీభావ యాత్ర సాగిందిలా...**

జగన్ చేస్తున్న ప్రజాసంకల్ప యాత్ర రెండు వేల కిలోమీటర్లు పూర్తిచేసుకున్న సందర్భంగా చేపట్టిన రెండవ విడత సంఘీభావయత్ర మంగళవారం దక్షిణ నియోజకవర్గ పరధిలోని సెయింట్ ఆంథోని పాఠశాల కూడలి వద్ద నుంచి ప్రారంభమైంది. కూడలిలో గల జ్యోతిరావు పూలే విగ్రహానికి పార్టీ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి పూల మాళ లు వేసి, నివాళులు అర్పించి సంఘీభావ యాత్రను ప్రారంభించారు. అక్కడ నుంచి సెయింట్ ఆంథోని నగర్, దండుబజార్, కలెక్టర్ ఆఫీసు, రెల్లివీధి, ఏవీఎన్ కళాశాల , కనకమహాలక్ష్మి ఆలయం రోడ్డు, కురుపాం మార్కెట్ మీదుగా సాగి వన్‌టౌన్ చేరుకొని అక్కడ రాణి విగ్రహం వద్ద మధ్యాహ్న భోజనం చేశారు. అనంతరంఅక్కడ నుంచి తిరిగి ప్రారంభమై కొత్తవీధి, చికపేట, దుర్గాలమ్మ ఆయం, పోలీసు బేరక్స్, సరస్వతి పార్కు, కృష్ణాగార్డెన్స్, ప్రేమసమాజం, , నీల మ్మవేపచెట్టు, వెంకటేశ్వరమెట్ట, గీత్ సంగీత్ థియేటర్ మీదుగా సాగి మనోరమ థియేటర్ వద్ద కోలా గురువులు కార్యాయం వద్ద ముగిసింది.

ఈ కార్యక్రమంలో పార్టీ దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త కోలా గురువులు పార్టీ నగర అధ్యక్షులు మళ్ళ విజయ్‌ప్రసాద్, పార్లమెంటరీ పార్టీ అధ్యక్షులు తె%నాల విజయ్‌కుమార్, సమన్వయకర్తలు వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్, నాగిరెడ్డి,సత్తి రామకృష్ణా రేడ్డి , ఉశాకిరణ్ ,, పార్టీ నాయకులు రవిరెడ్డి, పక్కి దివాకర్, పోలిరెడ్డి, జాన్‌వెస్లీ, కొండా రాజీవ్‌గాంధీ, రామన్నపాత్రుడు,షరీఫ్, తదితరలు పాల్గొన్నారు.

## 17న జిల్లాకు వస్తున్న ఉపాధి హామీ పనుల పరిశీలన కేంద్ర బృందం

### జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్



విశాఖపట్నం: ఉపాధి హామీ పనులను పరిశీలించి జాతీయ అవార్డులను ఖరారు చేసేందుకు ఈనెల 17న కేంద్ర బృందం జిల్లాకు వస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. జిల్లాలో ఉపాధి హామీ పనుల ద్వారా సృష్టించుకున్న ఆస్తులను, మౌలిక వసతులను ఆ బృందం సంద ర్శించే విధంగా తగు ఏర్పాట్లు చేయాలని అధికారు లను ఆయన ఆదేశించారు. మండలస్థాయి అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి మరుగుదొడ్ల నిర్మాణ ప్రగతి, కేంద్ర బృందం పర్యటన ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి పనుల జాతీయ అవార్డుల ఎంపిక జాబితాలో విశాఖజిల్లా చోటు చేసుకుందన్నారు. గ్రామ, మండల, డివిజనల్ స్థాయి అధికారులతో సంప్రదించి ఈ బృందం పర్యటనకు రూట్ మ్యాప్‌ను రూపొందించాలని డ్వామా పథక సంచాలకులకు ఆదేశించారు.

**అసంపూర్తిగా నున్న 36వేల 996 మరుగుదొడ్లు 24లోపు పూర్తి చేయాలి**

జిల్లాలో ఇంకా అసంపూర్తినున్న 36వేల 996 మరుగుదొడ్ల నిర్మాణం, వాటి చెక్ మేజర్‌మెంట్ పనులను ఈ నెల 24కల్లా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ అధికారులను ఆదేశించారు. మండలస్థాయి అధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి మరుగుదొడ్ల నిర్మాణం, జియోట్యాగింగ్ పనుల ప్రగతిని సమీక్షించారు. రోజుకు సుమారు 3,700 మరుగుదొడ్ల పనులు పూర్తి చేస్తే గానీ నిర్ణీత కాలవ్యవధిలో పనులు పూర్తి అవుతాయన్నారు. అందుకు తగ్గట్టుగా కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకొని పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ కాన్ఫరెన్స్‌లో ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ మెహర్ ప్రసాద్, డ్వామా పి.డి.కల్యాణ చక్రవర్తి తదితరులతో పాటు పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## బోలంగిలో ఎదురుకాల్పులు: ఇద్దరు మావోయిస్టులు మృతి

సాలూరు: ఒరిస్సా రాష్ట్రం బోలంగిరి జిల్లా బెలపడ పోలీస్‌స్టేషన్ పరిధిలో డుడుకోమల్ గ్రామంలో ఆదివారం తెల్లవారుఝామున జిల్లా వలంటరీ ఫోర్స్ స్పెషల్ ఆపరేషన్ గ్రూప్ దళాలకు, మావెయిస్టులకు జరిగిన ఎదురుకాల్పుల్లో ఇద్దరు మావోయిస్టులు మరణించారు. బోలంగిరి జిల్లా ఎస్పీ కె.శిబ సుబ్రమణి ఆధ్వర్యంలో పోలీసు దళాలు అటవీప్రాంతంలో కూబింగ్ నిర్వహిస్తున్నాయి.

ఎనిమిది మంది మావోలు సంచరిస్తున్నట్టు గుర్తించారు. వారిని లొంగిపొమ్మని హెచ్చరించారు. అయితే వారు కాల్పులకు తెగబడటంతో ఎదురుకాల్పులకు పోలీసులు దిగారు. ఈ కాల్పుల్లో బీబీఎం బోలంగిరి, బరగడ్ మహాసముద్ దళీలకు చెందిన మావోయిస్టులు సంజీబ్, రాకేష్ మరణించారు. సంజీబ్‌పై 5 లక్షల రివార్డు వుంది. రాకేష్‌పై 4 లక్షల రివార్డ్ వుంది. సంఘటనా స్థలం నుంచి ఎకె.47, ఇన్సాన్ తుపాకులు, తుటాలు, కత్తి తదితర సామగ్రిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

## స్మశానవాటిక అభివృద్ధి పనులకు శంకుస్థాపన

విజయనగరం : పురపాలక సంఘం, శ్రీశ్రీనివాసా సేవా సంఘం సంయుక్తంగా దాసన్నపేట స్మశానవాటికలో చేపడుతున్న నిర్మాణ పనులకు పార్లమెంటు సభ్యులు పి.అశోక్‌గజపతిరాజు సోమవారం శంకుస్థాపన చేశారు. పురపాలక సంఘం41 లక్షలు, శ్రీశ్రీనివాసా సేవా సంఘం 60 లక్షల రూపాయలతో స్మశానవాటికలో ప్రహారీగోడ, సీసీరోడ్డు, దహనసంస్కార వేదిక, ఇతర సౌకర్యాలను కల్పించే నిర్మాణ పనులను మాజీ కేంద్ర మంత్రి అశోక్ గజపతిరాజు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ప్రసాదుల రామకృష్ణ, కమీషనర్ అనిత, ఉపకమిషనర్ కనకమహాలక్ష్మి, వైస్ చైర్మన్ కనకల మురళీమోహన్, ఎంఇ రాజేందర్, ఎఇ వంశీ, కౌన్సిలర్లు కనకమహాలక్ష్మి, రౌతు పద్మ, కోండ్రు శ్రీనివాస్, పిన్నింటి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్పీ గ్రీవెన్స్‌కు 21 ఫిర్యాదులు

విజయనగరం: విజయనగరం ఎస్పీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ''ప్రజా ఫిర్యాదుల వేదిక''లో 21 ఫిర్యాదులు అందాయి. చాలా మేరకు వ్యక్తులన మోసగించి ఆర్థికంగా వారిని ఇబ్బందిపెట్టినవి వచ్చాయి. అయితే ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ జి.పాలరాజు వాటిని పరిష్కరించేందుకు సంబంధించిన అధికారులకు పంపించారు. ఇందులో ఎలక్ట్రికల్ కనక్షన్ ఇస్తానన్న పేరుతో ఒకరిని మోసగించి డబ్బులు వసూలు చేసినట్లు కూడా ఫిర్యాదు వచ్చింది.

## మీకోసంలో వినతుల వెల్లువ

విజయనగరం : జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ భవనంలో సోమవారం నిర్వహించిన మీకోసం కార్యక్రమానికి వినతులు వెల్లువెత్తాయి. జాయింట్ కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి వివిధ మండలాల నుంచి వచ్చిన అర్జీదారుల నుండి వినతులు స్వీకరించారు. ఇళ్లు, పించన్లు మంజూరు, భూసమస్యలు, రేషన్ సరఫరా, వ్యక్తిగత సమస్యలపై ఎక్కువగా వినతులు వచ్చాయి. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు. కొత్త రేషన్ కార్డులు, పెన్సన్లు, చంద్రన్న భీమా, చంద్రన్న పెళ్లికానుక, అన్న క్యాంటీన్ల ప్రారంభంపై అధికారులకు దశ నిర్దేశం చేశారు. ఈనెల 17న జిల్లా కలెక్టర్ విధులకు హాజరు అవుతారని వివిధ ప్రభుత్వ శాఖల్లో అమలు అవుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాల అమలుపై సమగ్రమైన నివేదికలు సమర్పించాలన్నారు. డెంకాడ మండలం మోదవలస పంచాయతీ వల్లూరు గ్రామస్తులకు నెలనెలా సక్రమంగా చౌక ధరల దుకాణం ద్వారా నిత్యవసర సరుకులు సక్రమంగా పంపిణీ చేయడం లేదని గ్రామస్తులు అలబోయిన సన్యాశి, మును పైడియ్య, పెన్నింటి రాము, 15 మంది మహిళలు ఫిర్యాదు చేశారు. బొబ్బిలి మండలం గొండువలస పంచాయతీ రెడ్డివలస గ్రామానికి చెందిన కావూరు అప్పలస్వామి రెండు నెలల నుంచి పించన్ అందడంలేదని ఫిర్యాదు చేశారు. విజయనగరం పురపాలక సంఘంలోని 29వ వార్డుకు చెందిన పత్రి రామలక్ష్మి వికలాంగ పించన్ కోసం దరఖాస్తు సమర్పించారు. వేపాడ మండలం సంగంవలస గ్రామానికి చెందిన గిరిజనులు పి.సీతారాం తదితరులు గ్రామంలోని గిరిజన భూములకు నకిలీ పట్టాలు సృష్టించి అమ్మేస్తున్నారని వినతిపత్రంలో పేర్కొన్నారు. బోగాపురం మండలం రావాడ గ్రామానికి చెందిన చందల లక్ష్మి బోరు మంజూరు చేయాలని వినతిపత్రం అందజేశారు. బలిజిపేట మండలం వెంగాపురం గ్రామానికి చెందిన యామ లక్ష్మి, విజయనగరం బిసి కాలనీకి చెందిన రేవళ్ల సత్యం ఇళు ్ల మంజూరు చేయాలని దరఖాస్తులను సమర్పించారు. కొత్తవలస మండలం అద్దానపల్లి గ్రామానికి చెందిన పెద్దిరెడ్డి నారాయణమ్మ సర్వే నెంబరు 68/5లో వున్న తన 50 సెంట్ల భూమికి పట్టాదారు పాస్‌పుస్తకం మంజూరు చేయాలని వినతి సమర్పించారు.

మెంటాడ మండలం పెదమేడపల్లి గ్రామస్తులు దిబ్బరాము ఉపాధి హామీ వేతనం మంజూరు చేయాలని వినతిపత్రంలో కోఆరు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి డిఆర్‌ఓ ఆర్.శ్రీలత, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పద్మావతి, డిఆర్‌డిఎ పిడి కె.సుబ్బారావు, జిల్లా పరిషత్ సిఇఓ టి.వెంకటేశ్వరరావు, ఉద్యానవనశాఖ ఉప సంచాలకులు లక్ష్మీనారాయణ, వ్యవసాయ శాఖ జెడి లీలావతి, సాంఘిక సంక్షేమ శాఖ డిడి కె.సునీల్‌రాజ్‌కుమార్, డ్వామా పిడి బి.రాజగోపాల్, సిపిఓ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల హబ్‌గా విశాఖ

- క్రీడలకు ప్రభుత్వం ప్రోత్సాహం
- రాష్ట్రమానవవనరులశాఖమాత్యులు గంటా శ్రీనివాసరావు
- క్రీడాకారులకు ప్రత్యేక ప్రోత్సాహకాలు - మార్కుల వెయిటేజ్
- బీచ్ క్రీడల పోటీలకు ఏర్పాటు
- రూ.86 లక్షలతో మే 14 నుండి జూన్ 5 వరకు వేసవి క్రీడా శిక్షణాశిబిరాలు
- 8000 మంది క్రీడాకారులకు శిక్షణ లక్ష్యం
- 38 క్రీడాంశాలు - 48 చోట్ల శిక్షణ
- జివియంసి ఆధ్వర్యంలో ఏ ఏడాదికి ఆ ఏడాదిప్రోత్సాహం
- నైపుణ్యం పెంపొందించుకొని ఉత్తమ క్రీడాకారులుగా తయారు కావాలి
- 8 సంవత్సరాల నుండి 15 సంవత్సరాల బాలబాలికలు అర్హులు






విశాఖపట్నం : క్రీడలను, క్రీడాకారులకు ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నట్లు రాష్ట్రమానవవనరులశాఖమాత్యులు గంటా శ్రీనివాసరావు పేర్కొన్నారు. స్వర్ణభారతి ఇండోర్ స్టేడియంలో జివియంసి ఆధ్వర్యంలో మే 14 నుండి జూన్ 5వ తేది వరకు 23 రోజులు నిర్వహించే వేసవి క్రీడా శిక్షణా శిబిరాన్ని ఆయన సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులకు ప్రత్యేక ప్రోత్సాహకాలు - మార్కుల వెయిటేజ్ ఇవ్వడానికి యోచిస్తున్నట్లు వివరించారు. అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో పయనిస్తున్న విశాఖను క్రీడా హబ్‌గా రూపొందించాలని పేర్కొన్నారు. అదేవిదంగా బీచ్ క్రీడలను ప్రోత్సహించడానికి కార్యాచరణ రూపొందిస్తున్నట్లు వివరించారు. జివిఎంసి ఆధ్వర్యంలో నాలుగు సంవత్సరాలుగా వేసవి క్రీడా శిక్షణా శిబిరాలు ఆదరణ పెరుగుతోందని అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం రూ.86 లక్షల వ్యయంతో వేసవి క్రీడా శిక్షణా శిబిరాలను 38 క్రీడాంశాలను ఎనిమిది జోన్లకు చెందిన 48ప్రదేశాలలో నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. 8-15 సంవత్సరాల వయసు గల 8000 మంది బాలబాలికలకు వేసవి క్రీడా శిక్షణా శిబిరాలలో శిక్షణనిస్తారని పేర్కొన్నారు. బాల్యం నుండి క్రీడలలో శిక్షణనిచ్చి, నైపుణ్యం పెంపొందించుకోవడం ద్వారా ఉత్తమ క్రీడా కారులుగా రూపొందాలని అభిలషించారు.

విశాఖ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు ప్రభుత్వ విప్ పి.జి.వి.ఆర్.నాయుడు (గణబాబు) మాట్లాడుతూ వేసవి క్రీడా శిక్షణాశిబిరాలలో శిక్షణనివ్వడం ద్వారా ఉత్తమ క్రీడాకారులుగా రూపొందాలని అభిప్రాయం వ్యక్తం చెశారు. నగరంలో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్స్ ఎంతో ప్రాచుర్యం పొందుతున్నాయని జివియంసి కమిషనర్ హరినారాయణన్‌కు అభినందించారు.

క్రీడలకు అత్యదిక ప్రాధాన్యత, క్రీడా సంఘాల భాగస్వామ్యంతో వేసవి శిక్షణా శిబిరాలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు. జివియంసి కమిషనర్ హరినారాయణన్ మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలను ప్రోత్సహించాలని, మంచి క్రీడాకారులుగా రూపొందించాలని కోరారు. వేసవి క్రీడా శిక్షణా శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. జివియంసి అదనపు కమిషనర్ (జనరల్) జి.వి.వి.ఎస్.మూర్తి కార్యక్రమానికి అధ్యక్షతవహించారు. తొలుత రాష్ట్రమానవవనరులశాఖమాత్యులు గంటా శ్రీనివాసరావు జ్యోతి ప్రజ్వలనం చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం క్రీడాకారుల నుండి వందన స్వీకారం గావించారు. తదుపరి వేసవి క్రీడా శిక్షణా కార్యక్రమాలు ప్రారంభించినట్లు ప్రకటించారు. అనంతరం క్రీడా బృందాలకు క్రీడా సామగ్రి అందజేశారు.

**బ్యాడ్‌మింటన్ ఆటను ప్రారంభించారు.**

కార్యక్రమానికి డైరక్టర్ ఆఫ్ స్పోర్ట్స్ సి.హెచ్ సత్యనారాయణ స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు టి.యస్.ఆర్ ప్రసాద్, అథ్లెటిక్ అసోసియేషన్ ప్రతినిధినాగేశ్వరరావు, పలు క్రీడా సంఘాల ప్రతినిధులు, జోనల్ కమిషనర్ పి.నల్లనయ్య, ఇ.ఇ వెంకటి, తదితరులు పాల్గొన్నారు.



# కుట్రలకు భయపడేది లేదు

## మాజీ కేంద్ర మంత్రి అశోక్ గజపతిరాజు

విజయనగరం : తెలుగువారిపై ఎన్ని కుట్రలు చేసినా భయపడే ప్రసక్తే లేదని, రాష్ట్ర హక్కుల సాధనకోసం తెదేపా చేపట్టిన పోరాటంలో అంతిమ విజయం తమదేనని మాజీ కేంద్ర మంత్రి, పార్లమెంటు సభ్యులు పి.అశోక్‌గజపతిరాజు అన్నారు. సోమవారం స్థానిక నాయుడు ఫంక్షన్‌హాల్‌లో తెలుగుదేశం పార్టీ విజయనగరం నియోజక వర్గ మినీ మహానాడు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న అశోక్ గజపతిరాజు మాట్లా డుతూ వెంకన్నసాక్షిగా మోదీ ఇచ్చిన హామీలను నిలబెట్టుకోకపోవడం బాధాకరమన్నారు. ఇచ్చిన హామీలను సాధించు కునేందుకు అన్నివిధాలా ప్రయత్నించామన్నారు. తెదేపా ఎన్డీయేలో చేరిందీ, పొత్తు పెట్టుకున్నదీ రాష్ట్ర ప్రయోజనాల కోసమే తప్ప స్వార్థం కోసం కాదన్నారు. నాలుగు సంవత్సరాల పాటు వేచిచూసామని, చివరి బడ్జెట్‌లో కూడా న్యాయం చేయకపోవడంతో ఎన్డీయే నుండి బయటకు వచ్చామన్నారు. సంక్షేమం, అభివృద్ధి విషయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మిగిలిన రాష్ట్రాల కంటే మెరుగైన ఫలితాలను సాధించిందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంపై ఈర్ష్యభావంతో కేంద్రం వ్యవహరించడం దుర్మార్గమన్నారు. దేశంలో ఏంజరుగుతుందో అర్థంకావడంలేదన్నారు. వేలకోట్లు దోచుకుని, నెలల తరబడి జైల్లో ఉన్న వ్యక్తి ప్రతిపక్షనేతగా ఉండడం రాష్ట్ర ప్రజల దౌర్భగ్యమన్నారు. సదరు వ్యక్తి పాదయాత్ర చేస్తూ సీనియర్ దొంగైన తన తండ్రి పాలనను తిరిగి తీసుకువస్తానని ప్రకటనలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. గతంలో రాజీనామా పత్రాన్ని జేబులో పెట్టుకుని, వచ్చిన వారందరికీ చూపిస్తూ డ్రామాలాడిన ఒక బరువైన నాయకుడు ఇప్పుడు ప్రత్యేక హెూదా పేరుతో మరోసారి ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు. కేంద్ర మంత్రి పదవికి తాను చేసిన రాజీనామాను కొంతమంది అవహేళన చేయడం వారి విజ్ఞతకు నిదర్శనమన్నారు. దేశంలోనే ప్రశాంతమైన విజయనగరంలో కర్ఫ్యూ పెట్టించి డిసిసిబిలో కీలకపత్రాలను తగలబెట్టిన వ్యక్తులు ఇప్పుడు నీతివాఖ్యాలు మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. అలాంటివారి చేతికి ప్రజలు మళ్లీ అధికారం ఇస్తారనే నమ్మకం తనకు లేదన్నారు. ప్రత్యేక హెూదా సాధనకోసం రాజీనామా చేసిన వైకాపా పార్లమెంటు సభ్యులు ఢిల్లీలో వారి నివాసాలను ఎందుకు ఖాళీ చేయడం లేదని ప్రశ్నించారు.

వారి రాజీనామాలను ఆమోదించాలని ఎందుకు కేంద్రాన్ని నిలదీయడం లేదని ప్రశ్నించారు. ఇలాంటి ఉత్తుత్తి రాజీనామాలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ శోభాస్వాతిరాణి మాట్లాడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడమే ధ్యేయంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ప్రజలంతా అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. విజయనగరం శాసనసభ్యురాలు మీసాల గీత మాట్లాడుతూ వైకాపా నాయకుల మాయమాటలను నమ్మి మోసపోవద్దని ప్రజలకు పిలుపునిచ్చారు. పార్టీ చేరికల పేరుతో సరికొత్త డ్రామాలకు స్థానిక వైకాపా నాయకులు తెరలేపారన్నారు. తెలుగుదేశం పార్టీ నుండి ఎవరూ బయటకు వెళ్లే పరిస్థితే లేదన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా తెలుగుదేశం ప్రభుత్వం పాలన చేస్తోందన్నారు. విజయనగరం పార్లమెంటు పరిశీలకులు పీలా శ్రీనివాస్ మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని దొంగల పార్టీగా అభివర్ణించారు. బొత్స సత్తిబాబు వైకాపా పార్టీలో చేరిన వెంటనే ఆ పార్టీలో వ్యక్తిత్వం గల నాయకులు బయటకు వచ్చి తెలుగుదేశం పార్టీలో చేరారన్నారు. నీతికి, కుట్రలకు మధ్య జరిగే పోరాటంలో తెలుగుదేశం పార్టీ అంతిమ విజయం సాధిస్తుందన్నారు. తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మహంతి చిన్నంనాయుడు మాట్లాడుతూ బీజేపీకి అనుకూలంగా వైసీపీ ప్రచారం చేస్తోందని, బీజేపీని ప్రతిపక్షనేత జగన్ విమర్శించరని, వైసీపీని బీజేపీ విమర్శించదని దుయ్యబట్టారు. ఇలాంటి లాలూచీ రాజకీయాలను, కపట నాటకాలను ప్రజల్లో ఎండగట్టాలని పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి ఐవిపి రాజు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆంధ్రాప్రజలకు తీరని అన్యాయం చేసారని ఆరోపించారు. కేంద్రంపై తెలుగుప్రజలందరూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నా, వారిలో చలనం రాకపోవడం దారుణమన్నారు. రాష్ట్రంలో జగన్, పవన్‌లు బీజేపీ పార్టీ తొత్తులుగా పనిచేస్తున్నారని విమర్శించారు. జిల్లా కేంద్రంలో ఒకవేదికను పంచుకోలేని స్థితిలో ఉన్న వైకాపా నాయకులు తమ పార్టీని విమర్శించడం హాస్యాస్పదమన్నారు. క్రమశిక్షణకు తెలుగుదేశం పార్టీ మారుపేరన్నారు. సమైఖ్య ఉద్యమంలో మారువేషాలేసుకొని జిల్లా నుండి పారిపోయిన ఈ వైకాపా నాయకులు ఇప్పుడు ప్రత్యేక హెూదా పేరుతో ప్రజల్లోకి వచ్చే ప్రయత్నం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా పలు తీర్మాణాలను ఆమోదించారు. అలాగే ఈ కార్యక్రమంలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అనే అంశంపై ఎమ్మెల్యే మీసాల గీత, ప్రత్యేక హెూదా, విభజన హామీలు అంశంపై ఐవిపిరాజు, విజయనగరం మున్సిపాలిటీ అభివృద్ధి కార్యక్రమాలు అంశంపై ప్రసాదుల రామకృష్ణ, ఆరోగ్యం, ఎన్టీఆర్ వైద్యసేవ, ఆసుపత్రుల అభివృద్ధి, కాపుకార్పొరేషన్ అంశాలపై డా.వి.ఎస్.ప్రసాద్, రైతు రుణమాఫీ, మార్కెట్ కమిటీ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు అంశాలపై సైలాడ త్రినాధరావు, ఉపాధిహామీ, సీసీరోడ్లు, కాలువలు, భవనాలు, ఎన్టీఆర్ భరోసా, చంద్రన్నభీమా, చంద్రన్నపెళ్లికానుక అంశాలపై తుంపిల్లి రమణ, జిల్లా గ్రంధాల అభివృద్ధిపై బొద్దుల నర్సింగరావు, యువత ప్రోత్సాహానికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలపై కర్రోతు వెంకటనర్సింగరావు, మండల పరిషత్ అభివృద్ధి కార్యక్రమాలపై కెంగువ ధనలక్ష్మి, పట్టణంలో జరుగుతున్న సంక్షేమ కార్యక్రమాలపై కనకల మురళీమోహన్, మైనార్టీ సంక్షేమం కోసం ఎస్.కె.ఎం.భాషా, ఎస్సీ సంక్షేమం కోసం సోము గోకులదాస్, బ్రాహ్మణ సంక్షేమం కోసం రామయ్యపంతులు, డ్వాక్రా మహిళ సంక్షేమ అంశంపై బొబ్బాది విజయలక్ష్మి ప్రశంగించారు. ఈ కార్యక్రమంలో పలువురు కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.







VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com

# విజయభాను సంపాదకీయం

## నేను బతుకుతా - నీవూ బతుకు

దేశీయ సంప్రదాయ వ్యాపారంలో వ్యాపారులు అనేది పెద్దమాట. వస్తు సరఫరాదారులుగా నేను బతుకుతా- నీవు బతుకు సూత్రం ఆధారంగా దేశీయ మార్కెట్ సాగుతుంటుంది. చిన్న, మధ్యతరహా వ్యాపారులు, వస్తు ఉత్పత్తిదారులు, సరఫరాదారులు సంప్రదాయ మార్కెట్‌పై ఆధారపడి జీవిస్తుంటారు. ప్రత్యక్షంగా, పరోక్షంగా సంప్రదాయ రిటైల్‌రంగంపై ఆధారపడి జీవిస్తున్నవారు దేశంలో 30 కోట్ల మంది ఉంటారని అం చనా. ఇలాంటి వారంతా రేపు వాల్‌మార్ట్ ఆన్‌లైన్ వ్యాపారంతో ఉపాధికోల్పోయే ప్రమాదమున్నదని ఆందోళన వ్యక్తమవుతున్నది. దేశంలో ఆన్‌లైన్ వ్యాపారరంగంలో అంచనాలకు మించి దూసుకుపోతున్న ఫ్లిప్‌కార్ట్‌ను అమెరికాకు చెందిన రిటైల్ దిగ్గజం వాల్‌మార్ట్ కొనుగోలు చేయటం ప్రపంచవ్యాప్తంగా పెను సంచలనం అయింది. మన దేశీయ సంస్థ అయిన ఫ్లిప్‌కార్ట్‌లోని 77 శాతం వాటాను లక్షా ఐదువేల కోట్లతో కొనటం ప్రపంచ వ్యాపారవర్గాల్లోనే ఆశ్చర్యం వ్యక్తమవుతున్నది. వాల్‌మార్ట్ వివిధ దేశాల్లో కొనుగోలుచేసిన వాటిలో ఇదే అతిపెద్దదని తెలుస్తున్నది. కొన్నాళ్లుగా ఇరువర్గాల మధ్య జరిగిన చర్చల అనంతరం ఫ్లిప్‌కార్ట్‌ను వాల్‌మార్ట్ సొంతం చేసుకున్నది. ఇద్దరు సాధారణ ఉద్యోగుల ఆలోచనల నుంచి పుట్టిపెరిగిన ఫ్లిప్‌కార్ట్ ఆన్‌లైన్‌రంగం గురించి అంతగా ప్రచా రం, ప్రభావం లేని రోజుల్లో 2000 సంవత్సరంలో ప్రారంభమైంది. అప్పుడప్పుడే దేశంలో డాట్‌కామ్‌లు తామరతంపరగా పుట్టుకొస్తున్న కాలంలో పురుడుపోసుకొని ఈ స్థాయికి చేరుకోవటంలో ఫ్లిప్‌కార్ట్ నిర్వాహకుల కృషి, పట్టుదల, అంతకుమించి భవిద్దర్శనం అబ్బురపరిచేదే. వ్యవసాయిక సమాజంగా దేశంలో సంప్రదాయ రిటైల్ రంగంపైనే ప్రజలు ప్రధానంగా ఆధారపడుతారు. నిజానికి వెనుకబడిన వ్యవసాయక సమాజాల్లో సంప్రదాయ రిటైల్ రంగంలో జరి గేది వ్యాపారంలా ఉండదు. పరస్పర ఆధారిత విలువతో కూడిన విశ్వాసం పునాదిగా సాగే వస్తుమార్పిడిలా ఉంటుంది. ఇలాంటి సామాజిక పరిస్థితుల్లో ఫ్లిప్‌కార్ట్ ఆన్‌లైన్ వ్యాపారానికి అంకురార్పణ చేయటమే కాదు, దేశీయంగా తిరుగులేనిశక్తిగా ఎదుగటం మారుతున్న కాలానికి అనుగుణంగా ఆలోచనలను ఆచరణాత్మకం చేయటమే. ఇందులో ఫ్లిప్‌కార్ట్ నిర్వాహకుల విజయగాథ ఒకటైతే, ఇప్పుడు దాన్ని వాల్‌మార్ట్ కొనుగోలు చేయటం ద్వారా దేశీయంగా పరిణామాలు, ప్రభావాలు ఆలోచించదగినవి. ఇప్పటికీ దేశంలో సంప్రదాయ రిటైల్ వ్యాపార వాటాయే పెద్దది. రెండు మూడు దశాబ్దాలుగా పెరిగిన శాస్త్ర సాంకేతికరంగాల అభివృద్ధి ఎంత జరిగినా ఆన్‌లైన్ వ్యాపార వాటా నామమాత్రమేనని చెప్పవచ్చు. ఒక అధ్యయనం ప్రకా రం దేశంలో జరుగుతున్న రిటైల్‌రంగం విలువ దాదాపు 44 లక్షల కోట్లు కాగా, అందులో 90 శాతం వాటా సంప్రదాయ రిటైల్ వ్యాపారానిదే. ఈ క్రమంలోనే చిన్న వ్యాపార వర్గాలుగా వస్తు విక్రయదారులు అనేక పరిమితుల్లో ఉంటారు. వినిమ య వస్తువులను అమ్మకానికి పెట్టినప్పుడు వాటి నిర్వహణ, షాపు కిరాయిలు, సేల్స్‌మెన్ జీతాలు తదితరాలన్నీ దుకాణదారునికి సరుకుల విక్రయం లో పరిమితులు విధిస్తాయి. భారీ డిస్కౌంట్లు ఇచ్చి అమ్మే పరిస్థితి ఉండదు. కానీ వాల్‌మార్ట్ లాంటి దిగ్గజం ఆన్‌లైన్‌రంగంలోకి వస్తే దాని దగ్గర ఏదీ ఉండాల్సిన అవసరం లేదు. నిర్వహణ ఖర్చు ఉండదు. గోదాములు, వస్తు సరఫరాదారు, కొరియర్ సంస్థలను సమన్వయం చేసి కొనుగోలుదారుకి అవసరమైన వస్తువులను సరఫరాచేస్తుంది. ఈ క్రమంలో వస్తువులపై తయారీ ధరకే ఇస్తున్నామనే ఆకర్షణీయ ప్రకటనలతోపాటు, భారీ డిస్కౌంట్లతో మొత్తంగా మార్కెట్‌నే ఆక్రమించే అవకాశముంది. ఫలితంగా దేశీయ సంప్రదాయ వ్యాపారవర్గం అం తర్జాతీయ వ్యాపారసంస్థలతో పోటీ పడలేక కుదేలయ్యే ప్రమాదమున్నది. వాల్‌మార్ట్ లాంటి ప్రపంచస్థాయి రిటైల్ వ్యాపారసంస్థ అంతటి పెద్దమొత్తం వెచ్చించి ఫ్లిప్‌కార్ట్‌ను కొనేసిందంటే దేశీయ మార్కెట్‌పై దాని వ్యూహం ఏమిటో ఊహించుకోవాల్సిందే. ఆధునికాభివృద్ధి ఫలితంగా రానున్నకాలంలో ఉత్పన్నమవుతున్న మధ్య తరగతి, ఎగువ మధ్య తరగతి ప్రజలు మొదలు వేతన జీవులందరినీ లక్ష్యంగా చేసుకుంటుంది. తద్వారా ప్రపంచంలోనే అతిపెద్ద మార్కెట్‌ను సొంతం చేసుకుం టుంది. వాల్‌మార్ట్‌తో వినియోగదారులకు అసరమైన వస్తువులన్నీ సరసమైన ధరలకే అందుబాటులోకి వస్తాయనటంలో సందేహంలేదు. దేశీయ సంప్రదాయ వ్యాపారంలో వ్యాపారులు అనేది పెద్దమాట.



పాతపట్నం నియోజకవర్గం పాతపట్నంలో తెలుగుదేశం పార్టీ మినీ మహానాడులో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మరియు శ్రీకాకుళం పార్లమెంటు సభ్యుడు కింజరాపు రామ్మోహన్ నాయుడు, పాతపట్నం ఎమ్మెల్యే కలమట వెంకటరమణ, ముఖ్య నాయకులు.



నిరంతరం ప్రజల మధ్యనే ఉంటూ జిల్లా ప్రజలతో పాటు, అధినేత మన్ననలు పొంది, పనితీరులో రాష్ట్రంలోనే నెంబర్ 1 గా నిలిచిన మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడును నిమ్మాడ క్యాంపు కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేస్తున్న ఎం.జీ.ఆర్ ,కలిశెట్టి అప్పలనాయుడు, నక్క వెంకట రావు తదితరులు....



డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 127వ జయంత్యోత్సవాల సందర్భంగా పాల్గొన్న ముఖ్య అతిథి, సీనియర్ న్యాయవాది బైపా అరుణ్ కుమార్. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ పివిఎన్ మాధవ్ మాట్లాడుతూ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల వారి అభ్యున్నతికి చేసిన సేవలను ప్రశంశించారు. అంబేద్కర్ ఆశయాలకు అందరూ పాటుపడాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ఎస్. నారాయణరావు, ఎన్. నారాయణరావు, బిఎస్‌పి జిల్లా అధ్యక్షుడు బోని కృష్ణ తదితరులు హాజరయ్యారు.

## కవి సమయం

### సత్వ గుణం

త్రిగుణాల కలయికే ఈ ప్రపంచం
రజో, తమ గుణములు వివేకాన్ని హరించి
అసురీ లక్షణములను వృద్ధి చేయును
సత్వ గుణం గల్గిన మానవుడు దేవునికి ప్రీతికరం
ఉత్తముల సాంగత్యం, సద్గ్రంధ పఠనం,
భగవత్ ధ్యానం, నామ సంకీర్తన, పూజ, జపం
ఇత్యాది మార్గములెన్నో శాస్త్రములో మనకు లభ్యం
తీవ్రమైన తపనతో, సాధనతో
రజ, తమో గుణములను తగ్గించుకుంటూ
భగవత్స్వరూపమైన సత్వ గుణమును
పెంపొందించుకుంటూ సన్మార్గ వర్తనుడై
చరించడం ఎంతో శ్రేయస్కరం

కవిత రచన :
సి.ప్రతాప్

## పంచాంగం

మాసం : చైత్ర ; తిథి: అమావాస్య సా.5.39; భరణి ఉ.11.14; రా.వ.10.48ల 12.21

మంగళవారం 15-05-2018

**మేషం** : ఉపాధ్యాయులకు విద్యార్థుల వల్ల సమస్యలు తలెత్తే ఆస్కారం ఉంది జాగ్రత్త వహించండి. ఇతరులకు వాహనం ఇవ్వడంవల్ల ఇబ్బందులను ఎదుర్కొం టారు. వృత్తి, వ్యాపారాలలో ఆటంకాలు తొలగిపోతాయి. వస్త్ర, బంగారం, వెండి ఫ్యాన్సీ వ్యాపారాల్లో పోటీతత్వం అధికంగా ఉంటుంది.

**వృషభం** : ఉద్యోగస్తులు, రాజకీయనాయకులు సభలు, సమావేశాలలో హుందాగా వ్యవహరించి అందరినీ ఆకట్టుకుంటారు. కానివేళలో ఇతరుల రాక ఇబ్బంది కలిగిస్తుంది. డాక్టర్లు శస్త్రచికిత్సలు విజయవంతంగా పూర్తిచేస్తారు. ప్రముఖులతో పరిచయాలు వ్యాపకాలు అధికమవుతాయి. మిత్రులతో కలిసి షాపింగ్ చేస్తారు.

**మిధునం** : స్త్రీలకు అయిన వారి రాక సంతోషం కలిగిస్తుంది. సిమెంటు, కలప, ఐరన్, ఇటుక, ఇసుక వ్యాపారులకు కలిసిరాగలదు. బ్యాంకు రుణాలు తీర్చడంతో పాటు కొంత రుణం తీసుకుంటారు. బంధువుల మధ్య సయోధ్య లోపిస్తుంది

**కర్కాటకం** : ఆర్థిక లావాదేవీలు, కుటుంబ సమస్యలు సమర్థంగా పరిష్కరిస్తారు. ఉద్యోగస్తులకు అధికారుల తీరు నిరుత్సాహం కలిగిస్తుంది. ఒక అవసరానికి ఉంచిన ధనం మరో ఖర్చుకు వినియోగించవలసి వస్తుంది. స్త్రీలు తేలికగా మోసపోయే ఆస్కారం కలదు. కాంట్రాక్టర్లకు, బిల్డర్లకు ఒత్తిడి, పనివారలతో చికాకులు తప్పవు..

**సింహం** : స్త్రీలతో సంభాషించేటపుడు సంయమనం పాటించండి. ప్రయాణాల్లో అధిక శ్రమ ఎదుర్కొనక తప్పదు. ప్లీడర్లకు, ప్లీడర్ గుమస్తాలకు వృత్తిపరమైన చికాకులు తప్పవు. పోస్టల్, ఎల్.ఐ.సి, ఏజెంట్లకు పురోభివృద్ధి. వ్యవసాయ, తోటల రంగాల వారికి నూతన ఆలోచనలు స్ఫురిస్తాయి. ఖర్చులు అధికమవుతాయి.

**కన్య** : స్త్రీలతో సంభాషించేటపుడు సంయమనం పాటించండి. ప్రయాణాల్లో అధిక శ్రమ ఎదుర్కొనక తప్పదు. ప్లీడర్లకు, ప్లీడర్ గుమస్తాలకు వృత్తిపరమైన చికాకులు తప్పవు. పోస్టల్, ఎల్.ఐ.సి, ఏజెంట్లకు పురోభివృద్ధి. వ్యవసాయ, తోటల రంగాల వారికి నూతన ఆలోచనలు స్ఫురిస్తాయి. ఖర్చులు అధికమవుతాయి.

**తుల** : స్త్రీలతో కలహములు, అన్ని కార్యముల యందు విఘ్నవ ములు ఎదుర్కొంటారు. కొత్త పనులు చేపట్టకుండా ప్రస్తుతం చేస్తున్న వాటి పైనే శ్రద్ధ వహించండి. పత్రికా సిబ్బందికి వార్తల ప్రచురణలో పునరాలోచన మంచిది. ఏ వ్యక్తికీ అతి చనువు ఇవ్వటం మంచిది కాదు. రుణాలు, పెట్టుబడుల కోసం ప్రయత్నిస్తారు.

**వృశ్చికం** : కుటుంబ అవసరాలకు, మీ సంతానం కోసం ఫీజులు, బిల్లులవు చెల్లిస్తారు. వృత్తుల్లో వారికి గుర్తింపు లభిస్తుంది. ముక్కుసూటిగా పోయే మీ తీరు ఇబ్బందులకు దారితీస్తుంది. ప్రింటింగ్, స్టేషనరీ రంగంలోని వారికి పనివారలతో చికాకులను ఎదుర్కొంటారు.

**ధనుస్సు** : ప్రింటింగ్ రంగాల వారికి బకాయిల వసూళ్ళలో శ్రమాధిక్యత, ప్రయాసలు తప్పవు. బంధువులకు పెద్దమొత్తంలో ధనసహాయం చేయునపుడు పునరాలోచన అవసరం. దైవ కార్యక్రమాల్లో పాల్గొంటారు.ఉద్యోగరీత్యా దూర ప్రయాణాలు చేయవలసివస్తుంది. కోర్టు వ్యవహారాల్లో ప్లీడరు ఒత్తిడి, చికాకులను ఎదుర్కొంటారు. గృహ నిర్మాణానికి సంబంధించిన ప్లానుకు ఆమోదం లభిస్తుంది.

**మకరం** :ఉపాధ్యాయులకు నూతన వాతావరణం, పరిస్థితులు ఆందోళన కలిగిస్తాయి. సంఘంలో పలుకుబడి గల వ్యక్తుల సహకారంతో మీ పనులు సానుకూలమవుతాయి. ఒంటెత్తు పోకడ మంచిది కాదని గమనించండి.యాదృచ్ఛికంగా ఒక పుణ్యక్షేత్రం సందర్శిస్తారు.

**కుంభం** : స్త్రీలు చీటికి, మాటికి అసహనం, చికాకులు అధికమవుతాయి. అయిన వారిని, ఆప్తులనువిందు భోజనానికి ఆహ్వానిస్తారు. ఆకస్మిక ప్రయాణాలు వాయిదాపడతాయి. మీ ఏమరుపాటుతనం, హడావుడి వల్ల వస్తువులు చేజార్చుకుంటారు. వ్యాపారాల్లో కొత్త కొత్త పథకాలతో కొనుగోలు దారు లను ఆకట్టు కుంటారు.

**మీనం** : ప్రతి చిన్న విషయానికి ఇతరులపై ఆధారపడటం మంచిది కాదు. ప్రైవేటు సంస్థలలోని వారికి యాజమాన్యంతో ఏకీభావం లోపిస్తుంది. భార్య, భర్తల మధ్య మనస్పర్థలు సమసిపోతాయి. వైద్యరంగాల్లోనివారికి శస్త్రచికిత్సల సమయంలో ఏకాగ్రత అవసరం. ఇసుక, భవన నిర్మాణ కాంట్రాక్టర్లకు ఆటుపోట్లు తప్పవు.







తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు ఈ నెల 22వ తేదీన ఆంధ్రా యూనివర్శిటీ ఇంజనీరింగ్ కాలేజీ మైదానంలో నిర్వహించనున్న ధర్మ పోరాట బహిరంగ సభను విజయవంతం చేయడానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి నిమ్మకాయల చిన రాజప్ప పిలుపు నిచ్చారు

## శశిథరూర్‌కు షాక్.. సునంద మృతి కేసులో ఛార్జిషీటు



న్యూఢిల్లీ: సునందా పుష్కర్ అనుమానాస్పద మృతి కేసు కీలక మలుపు తిరిగింది. ఆయన భర్త, కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ పేరును ఢిల్లీ పోలీసులు ఛార్జిషీటులో చేర్చారు. సునంద ఆత్మహత్యకు ఆయన ప్రేరేపించినట్టు ఆ ఛార్జిషీటులో ఢిల్లీ పోలీసులు పేర్కొన్నారు. సోమవారం పటియాలా కోర్టులో ఛార్జిషీటును దాఖలు చేశారు. ఐపీసీలోని సెక్షన్ 498 ఎ (భర్తకానీ, ఆయన బంధువులు కానీ మహిళ పట్ల క్రూరంగా వ్యవహరించడం), సెక్షన్ 306 (ఆత్మహత్యకు ప్రేరేపించడం) కింద ఆయనపై ఛార్జిషీటును మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ ధర్మేంద్ర సింగ్ ముందు పోలీసులు దాఖలు చేశారు.

సునందా పుష్కర్ 2014 జనవరి 17న దక్షిణ ఢిల్లీలోని ఓ ఫైఫ్ స్టార్ హోటల్ గదిలో అనుమానాస్పద స్థితిలో మరణించింది. పాకిస్థాన్ జర్నలిస్టుతో తన భర్తకు సంబంధాలున్న సునంద ఆరోపించిన కొద్ది రోజులకే ఈ ఘటన జరగడం సంచలనం కావడంతో పాటు అనుమానాలకు దారితీసింది. పోలీసులు తొలుత సునందా పుష్కర్‌పై విష ప్రయోగం జరిగినట్టు క్లెయిమ్ చేశారు. ఆ తర్వాత 2015లో హత్య కేసు నమోదు చేశారు. అయితే అందులో అనుమానితుల పేర్లు మాత్రం ప్రస్తావించలేదు. సునంద విష ప్రభావం వల్లే మృతిచెందినట్లు ఎయిమ్స్ వైద్యులు సైతం ధృవీకరించారు. దీంతో సునంద కావాలనే వీటిని తీసుకున్నారా? ఎవరైనా ఉద్దేశపూర్వకంగానే ఆమెకు మోతాదుకు మించి ట్యాబ్లెట్లు ఇచ్చారా? అనే సందేహాలు వ్యక్తమయ్యాయి.